




www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక



**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460



సంపుటి: 1 సంచిక: 279 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శని వారం 10-05- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00




యుద్ధభూమిలో..

## కన్నుమూసిన తెలుగువీరుడు

2వ పేజీలో...

- నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
- తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం, డిప్యూటి సిఎంలు
- కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన

న్యూఢిల్లీ/అమరావతి,మే9 : భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏకైక సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు.



## భవిష్యత్ వ్యూహాలు! అమిత్ షాతో అజిత్ ధోవల్ మంతనాలు

2వ పేజీలో...

- కేంద్ర హెూంమంత్రి నివాసంలో హైలెవల్ భేటీ
- గుజరాత్ సీఎంకు ప్రధాని మోదీ ఫోన్
- భుజ్‌లో క్షిపణి దాడులపై ఆరా
- ఆర్మీ చీఫ్‌కు ప్రత్యేక అధికారాలిచ్చిన కేంద్రం
- టెరిటోరియల్ ఆర్మీని వినియోగించుకునే అవకాశం

న్యూ ఢిల్లీ, :పాక్‌తో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నివాసంలో హైలెవల్ మీటింగ్ జరిగింది.. ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, ఐబీ డీజీ, బీఎస్ఎఫ్ డీజీ, సీఐ ఎస్ఎఫ్ డీజీ , హెూంమంత్రిత్వశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ పాల్గొన్నారు. సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్షించారు. యుద్ధ వ్యూహాలపై చర్చించారు.





## భారత్,పాక్ యుద్ధవేళ

చొరబాట్లకు యత్నించిన ముష్కరులు

## ఏడుగురిని కాల్చివేసిన భద్రతాబలగాలు

న్యూఢిల్లీ, మే9 :భారత సైన్యం కొడుతున్న దెబ్బలకు పాకిస్తాన్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. పాకిస్తాన్ పెంపుడు కుక్కలైన టెర్రరిస్టులను సైన్యం ఏరిపారేస్తోంది. తాజాగా భారత్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించిన 7 గురు టెర్రరిస్టులను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అంతం చేసింది. శుక్రవారం పాక్ రేంజర్ల సాయంతో 7 గురు టెర్రరిస్టులు జమ్మూకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించారు. అప్రమత్తం అయిన బార్డర్ సెక్యూరిటీ- ఫోర్స్ వారిని కాల్చిపడేసింది. ఆపరేషన్ సిందూర్ కారణంగా 100 మంది దాకా -టెర్రరిస్టులు బలయ్యారు. దీంతో పాకిస్తాన్ తట్టు-కోలేకపోయింది. భారత్‌ను దెబ్బ తీయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. న 15 చోట్ల సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. చైనా మిస్సైల్స్, డ్రోన్లతో రెచ్చిపోయింది. భారత సైన్యం వాటిని ధ్వంసం చేసి పడేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి లైన్ ఆఫ్ కంట్రోల్ పొడువునా పాకిస్తాన్ రేంజర్లు దాడులకు పాల్పడ్డారు. మిలటరీ స్టేషన్లను ఇతర నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్లను ప్రయోగించారు. భారత సైన్యం వారి ప్రయత్నాలను సమర్ధవంతంగా తిప్పికొట్టింది.



## పాక్, భారత్ మధ్య సింధూ జలాల ఒప్పందం

మాది సహాయక పాత్ర

## మాత్రమే

ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు బంగా

2వ పేజీలో...

న్యూఢిల్లీ,మే9 :భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. దాయాదిని అన్ని వైపుల నుంచి దిగ్బంధిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. సింధుజలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.. దీనిపై తాజాగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా స్పందించారు. ఈ ఒప్పందం విషయంలో ప్రపంచబ్యాంక్ జోక్యం చేసుకొని సమస్యను ఎలా పరిష్కరిస్తుందనే దానిపై ఊహాగానాలు అర్థం లేనివని అన్నారు. ఈ బ్యాంక్ పాత్ర ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని బంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం బంగా భారత్‌లో పర్యటిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీతో భేటీ–అయ్యా రు. ఈ రోజు ఉత్తర్‌ప్రదేశ్‌తో ముఖ్యమంత్రి

## తప్పుడు ప్రచారంతో ప్రపంచాన్ని మోసం చేస్తున్న పాకిస్తాన్

2వ పేజీలో...

న్యూఢిల్లీ : ప్రపంచాన్ని మోసం చేసేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు.. భారత్ లోని మతసామరస్యాన్ని చెడగొట్టేందుకు పాక్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఢిల్లీలోని విదేశాంగ కార్యాలయంలో కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లతో కలసి ఆయన నేడు మీడియాతో మాట్లాడారు. ప్రార్థనా మందిరాలపై దాడి చేయలేదని పాక్ చెప్పడం అబద్ధమని అన్నారు మిస్రి.. గురుద్వారాలు, ఆలయాలే టార్గెట్ గా పాకిస్తాన్ కుట్రలు చేస్తుండటంతో ఇప్పటికే కర్తార్ పూర్ కారిడార్ మూసివేశామని వివరించారు. ఐఎంఎఫ్ సమావేశంలో పాకిస్తాన్ కు సహాయం చేయొద్దని కోరతాంమన్నారు.

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు




న్యూఢిల్లీ,మే9 :ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది ఇండో-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంది. భారత్-పాకిస్థాన్ యుద్ధం అంతకంతకూ ముదురుతుండటంతో ఐపీఎల్-2025ను కొనసాగిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం మీటింగ్ తర్వాత ఐపీఎల్-2025ను నిరవధికంగా వాయిదా వేసింది. మిగతా మ్యాచులు జరుగుతాయా.. లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. నిరవధికంగా వాయిదా వేస్తున్నామని చెప్పడంతో ఇక ఈ సీజన్ క్లోజ్ అయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో బీసీసీఐ మరింత స్పష్టత ఇస్తుందేమో చూడాలి. యుద్ధ పరిస్థితులు చల్లబడ్డాక టోర్నీ నిర్వహణ విషయంలో తమ నిర్ణయాన్ని బోర్డు పెద్దలు మార్చుకుంటారా అనేది చెప్పలేం.



ముగ్గురు మంత్రులున్నా..

## జిల్లాలో అభివృద్ధి శూన్యం

## కేటీఆర్

ఖమ్మం : తల్లాడ –ఖమ్మం జిల్లాకు మూడు మంత్రి పదవులు వచ్చాయ ని.. కానీ జిల్లాకు జరిగిన ప్రయోజ నం ఏంటి అని కేటీఆర్ ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం.. ఎన్నికలలో గెలవటా నికి అఫిడవిట్లు రాసి, బాండ్లు రాసి ప్రమాణాలు చేశారని.. ఆ ప్రమాణాలు ఏమయ్యాయని నిలదీశారు. కేసీఆర్ అమలు జరిపిన పథకాలన్నీ ఎత్తేశారని మండిపడ్డారు.

ఖమ్మం జిల్లా మిట్టపల్లిలో మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ దివంగత రాయల శేషగిరిరావు విగ్రహాన్ని నేడు ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వ హించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. మాజీ డీసీఎంఎస్ రాయల శేషగిరిరావు ఘనంగా నివా ళు లర్పించారు. శేషగిరి రావు రైతుల కోసం పోరాడారని గుర్తుచేశారు. పాకి స్థాన్‌తో భారతదేశం పోరాడుతోంద న్నారు. ఇండియన్ ఆర్మీ విరోచితంగా పోరాడుతున్నారని కొనియాడారు. భారత సైన్యానికి మద్దతుగా అండగా నిలుద్దామని మాజీ మంత్రి పిలుపుని చ్చారు. రైతులకు రుణమాఫీ చేయలేక పోయారని విమర్శించారు. ఆడబిడ్డల కు డబ్బులు, తులం బంగారం అన్నా రు ఏది ఏమైందని అడిగారు. ఇప్పుడు బాగుందా మార్పు అని అడిగారు. ఖమ్మం జిల్లాలో మార్పు మార్పు అని కాంగ్రెస్‌కు గుద్దారు ఇప్పుడు

**కరీంనగర్, మే 9:** తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు.అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షల మంది భక్తులు రాష్ట్రం నుం చే కాకుండా ఇతర రాష్ట్రాల నుం చి కూడా వస్తారని తెలిపారు. సర స్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్ప టి నుంచి 12 రోజుల పాటు ఆచరిస్తారని, తెలంగాణ ఏర్పడిన వచ్చిన తొలి పుష్కరాలని అన్నా రు. 2025 మే 14న రాత్రి 10. 35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతా యని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు.



## సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

2వ పేజీలో...

# యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు



ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన

మొదటిపేజీ తరువాయి...

మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాల తో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.మురళి నాయక్ మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఎపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది.మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు :మంత్రి పొంగులేటి!

హైదరాబాద్:మే 09: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రకటించారు.ప్రెస్ అకాడమీ భవనాన్ని ఈ నెలాఖరులోగా ప్రారంభిస్తామని, మంత్రి అన్నారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలవారీగా పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాంపల్లి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనానికి మరమ్మతులు పూర్తి చేయించి ఈ నెలా ఖరులో ప్రారంభిస్తామని తెలిపారు. మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు, అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత



ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫిక్స్?డ్? డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీ ఖర్చు పెడుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# తప్పుడు ప్రచారంతో ప్రపంచాన్ని మోసం చేస్తున్న పాకిస్తాన్

మొదటిపేజీ తరువాయి...

పాకిస్తాన్ ఆర్మీ నిరంతరం కాల్పులు: పాక్ ఎయిర్ స్పేస్ ను మూసి వేయకుండా మనవైపు దాడులకు తెగబడుతున్నదని అన్నారు మిస్రి. అంతర్జాతీయ ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని భారత్ సంయమనం పాటించినదని అన్నారు. . భారత నగరాలు, విమానాశ్రయాలు మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేసిందని వివరించారు . ఎల్ఓసీ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ నిరంతరం కాల్పులు జరుపుతుందని పేర్కన్నారు. గత రాత్రి . లేహ్ నుంచి సర్ క్రిక్ వరకు 36 చోట్ల పాకిస్తాన్ దాడులు చేసిందని తెలిపారు. మన గురుద్వారాల మీద దాడి చేయడం ద్వారా దేశంలో మత ఘర్షణలు సృష్టించాలని పాక్ ప్రయత్నించింది చెప్పారు.పాక్ కు భారీ నష్టం: సరిహద్దుల్లో భారీ ఆర్టిలరీలతో పాకిస్తాన్ కాల్పులు జరపుతోందన్నారు వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్.. భారత్ ఎదురు దాడిలో పాకి సైన్యానికి భారీ నష్టం జరిగిందని చెప్పారు. .. పౌర విమానాశ్రాయలను పాకిస్తాన్ రక్షణగా వాడుకొని దాడులకు దిగుతుందని మండిపడ్డారు. గత రాత్రి పాక్ మనపై దాడులు చేస్తున్న సమయంలో కరాచీ నుంచి లాహోర్ కు పౌరవిమానం ప్రయాణిస్తున్నది తెలిపారు. దీంతో మన వైమానికి దళం ఎటువంటి దాడులకు దిగకుండా సంయమనం పాటించిదన్నారు.. భారత మిలిటరీ లక్ష్యాలను పాకిస్తాన్ టార్గెట్: భారత గగనతలంలోకి గత రాత్రి పాకిస్తాన్ డ్రోన్లు.. యుద్ధ విమానాలు వచ్చాయన్నారు. వచ్చిన వాటిని వచ్చినట్లే కూల్చివేశామని వ్యోమికా సింగ్ చెప్పారు%ొ%. ప్రతిదాడుల విషయంలో భారత్ సంయమనం పాటించిందన్నారు%ొ% భారత మిలిటరీ లక్ష్యాలను పాకిస్తాన్ టార్గెట్ చేసిందని , సుమారు 300- 400 డ్రోన్లతో పాక్ దాడికి ప్రయత్నించిందని తెలిపారు.. .. వాటిని సమర్థవంతంగా కూల్చేశామని చెప్పారు వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్. ఆ డ్రోన్ లు టర్కికి చెందినవిగా గుర్తించామని చెప్పారు. డ్రోన్లను సమర్థవంతంగా కూల్చేశాం..: నిన్న రాత్రి మన సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసిందని వివరించారు కల్నల్ సోఫియా.. పాకిస్తాన్ ప్రయోగించిన డ్రోన్లను సమర్థవంతంగా కూల్చేశామని తెలిపారు. . ఈ డ్రోన్లు టర్కీకి చెందినవిగా ప్రాథమికంగా గుర్తించామని చెప్పారు. 4 ఎయిర్ పోర్టులు లక్ష్యంగా పాకిస్తాన్ డ్రోన్లను ప్రయోగించిందని, .. 36 చోట్ల చొరబాట్లకు యత్నించింది వెల్లడించారు. భటిండా, ఉధంపూర్ ఎయిర్ పోర్టులే లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు.

# "మా ప్రధాని పిరికివాడు".. పాకిస్థాన్ ఎంపీ ఫైర్

**ఢిల్లీ,:** భారత్-పాక్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో.. పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్‌కు నిరసన సెగ తగులుతోంది. గురువారం ఓ పాకిస్థాన్ ఎంపీ పార్లమెంటులో మాట్లాడుతూ షెహబాద్ షరీఫ్ పిరికివాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. గురువారం రాత్రి జమ్మూతో పాటు రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో డ్రోన్లు, మిసైళ్లతో దాడులకు యత్నించింది. కానీ మన భారత సైన్యం ఈ దాడులను తిప్పికొట్టింది. పాక్ ప్రయోగించిన మిసైళ్లు, డ్రోన్లు, ఫైటర్ జెట్లను కూల్చివేసింది. ఆ తర్వాత పాకిస్థాన్‌లోని లాహోర్‌తో పాటు పలు ప్రాంతాల్లో దాడులకు దిగింది. దీంతో ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. మళ్లీ భారత్ పాక్‌పై దాడులు చేయొచ్చనే ప్రచారం నడుస్తోంది. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని ఇప్పటికే రక్షణశాఖ ప్రకటించింది.
అయితే ప్రస్తుతం పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్‌కు నిరసన సెగ తగులుతోంది. ఆ దేశ రాజకీయ నేతలే ఆయనపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. గురువారం ఓ పాకిస్థాన్ ఎంపీ పార్లమెంటులో మాట్లాడుతూ షెహబాద్ షరీఫ్ పిరికివాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేరాకాదు ఈ ఎంపీ అప్పట్లో మైసూర్ రాజైన టిప్పు సుల్తాన్ చెప్పిన సూక్తిని కూడా ప్రస్తావించారు. '' ఒక సమూహానికి పులి నాయకత్వం వహిస్తుందంటే ఆ సమూహంలో ఉన్న పిరికివాళ్లు కూడా పులిలాగే పోరాడుతారు. కానీ పులులు ఉన్న గ్రూప్‌కు పిరికివాడు నాయకత్వం వహిస్తే.. ఆ గ్రూప్‌లో ఉండే పులులు కూడా పిరికివాడిలా పోరాడుతాయని" అన్నారు.

## అమలాపురంలో రైతుకు అండగా వైసిపి నిరాహారదీక్ష

అమలాపురం: అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో రైతుకు అండగా వైసిపి రిలే నిరాహారదీక్ష నిర్వహించింది. ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష సాగింది. వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరిగాయి. అరకొర కొనుగోళ్ళు కాకుండా పండిన ధాన్యం మొత్తం కొనాలని డిమాండ్ చేసారు. తడిచి రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. అధిక సంఖ్యలో వైసీపీ నేతలు ,మాజీ ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన వైసిపి ఎప్పుడు అండగానే నిలుస్తుంది. ధాన్యం కొనుగోలుకు మద్దతు ధర ఇవ్వకపోతే వైయస్సార్ శ్రేణులు పాకిస్తాన్ లాంటి కూటమి ప్రభుత్వాన్ని కూల్చడం కోసం ఉద్యమిస్తామని అన్నారు.

# ముగ్గురు మంత్రులున్నా.. జిల్లాలో అభివృద్ధి శూన్యం

మొదటిపేజీ తరువాయి...

ఏమైంది.. ఎక్కడ మార్పు అని నిలదీశారు. 'మీకు కొద్దిగా మాపై బోర్ కొట్టింది. వాళ్లకు ఓట్లు వేశారు. ఇప్పుడు ఏమైంది ' అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని.. నిలదీసి తీరతామని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అంత నికృష్ట ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. 'ఢిల్లీలో అపాయింట్‌మెంట్స్ ఇవ్వటం లేదు. చెప్పులు ఎత్తుకుపోయే వాడిగా, దొంగలా చూస్తున్నారట. దొంగను దొంగలా చూడక ఎలా చూస్తారు' అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్ కూడా ఇటువంటి దుర్మార్గులు వస్తారని ఊహించి ఉండరన్నారు. తొందరలోనే ప్రజలకు మంచి అవకాశం వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని.. తామంతా సీరియస్‌గా పని చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు అన్నీ గెలవాలని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. బహిరంగ సభలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. సరిహద్దులలో విరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు సెల్యూట్ చేశారు. భారత సైన్యానికి అండగా నిలుద్దామన్నారు. మాజీ డీసీఎంఎస్ రాయల శేషగిరిరావుకు రవిచంద్ర నివాళులర్పించారు.

# సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు



మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. సరస్వతి పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్‌పోర్టల్, మొబైల్ యాప్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభమయ్యేలోపు అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు.ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేం దుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు మంత్రి. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా

మొదటిపేజీ తరువాయి...

ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్‌లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరానికి సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు మంత్రులు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని సరస్వతి పుష్కరాలు ప్రారంభిస్తారన్నారు.

# సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు

## ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారాలు

## రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ



న్యూఢిల్లీ, మే9 : పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగించింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాక్‌ను భారత్ సమర్థంగా అడ్డుకొంది. ఆ రెండూ విఫలం కావడంతో పాక్ మరో కుతంత్రానికి తెరదీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం. దీంతో ఆ దేశానికి అలాంటి అవకాశం ఇవ్వకుండా భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు అధికారం కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. ఇప్పటి వరకు పలు సందర్భాల్లో -టె-రిటోరియల్ ఆర్మీ సిబ్బంది యుద్ధాల్లో పాల్గొంది. 1962, 1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగానూ సేవలు అందించారు. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు- ఇతర ప్రయోజనాలు అందిస్తారు. టె-రిటోరియల్ లేదా ప్రాదేశిక ఆర్మీ గురించి సింపుల్‌గా చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్. దేశంలో క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులోని సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టం ఆమోదించారు. ఆ తర్వాత 1949లో అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు ఈ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. వీరంతా రెగ్యులర్ ఆర్మీలో భాగమే అయినప్పటికీ.. నిరంతరం సైన్యంతోనే ఉండరు. అవసరమైన సందర్భాల్లో కదన, ప్రకృతి వైపరీత్యాల్లో రంగంలోకి దిగుతారు. -టె-రిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ఠ పురస్కారాలను అందుకొన్నారు.

# లక్ష్మీస్ సలోన్ అకాడమీ మొదటి బ్రాంచ్ కొత్తపేట్లోని ఆర్కేపురంలో ప్రారంభం

మొదటిపేజీ తరువాయి...

రంగారెడ్డి: కొత్తపేటలోని ఆర్కె పురంలోని అల్కాపురి కాలనీలో లక్ష్మీస్ సలోన్ అకాడమీ తమ తొలి శాఖను ప్రారంభించింది. ప్రారంభోత్సవానికి బిజెపి నాయకుడు సోమ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధా ధీరజ్రెడ్డి, తదితరులు హాజరయ్యారు. నిపుణులైన లక్ష్మి మరియు భాగస్వామి నాగేష్ కలిసి ప్రారంభించిన ఈ సలోన్, హెయిర్కట్లు, స్టైలింగ్, స్కిన్కేర్, బ్రైడల్ మేకప్, ఫేషియల్స్, వాక్సింగ్ వంటి ప్రీమియం సేవలు అందిస్తోంది. ప్రైవేట్ వాష్ హౌస్ వంటి విలాసవంతమైన సౌకర్యాలు ప్రత్యేక ఆకర్షణ. అకాడమీ ద్వారా మేకప్, బ్యూటీ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. లక్ష్మి మాట్లాడుతూ, "మేము కేవలం సలోన్ కాదు, ఒక అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. "ప్రతి కస్టమర్కు అత్యుత్తమ సేవలు అందించడమే మా ధ్యేయం" అన్నారు.

## అమిత్ షాతో అజిత్ ధోవల్ మంతనాలు

మొదటిపేజీ తరువాయి...

అలాగే త్రివిధ దళాలు గత రాత్రి జరిపిన దాడుల్లో మనవైపు నుంచి ఎటువంటి నష్టంజరగపోవడంపై అమిత్‌షా సంతోషం వ్యక్తం చేశారు. ప్రాణ,ఆస్తి నష్టంజరకుండా కాపాడినత్రివిధదళాలను అభినందించారు.గుజరాత్ సీఎంకు ప్రధాని ఫోన్..: గుజరాత్‌లోని భుజ్ టార్గెట్‌గా పాక్ మిస్సైల్ దాడి జరిపిన నేపథ్యంలో గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. సరిహద్దులో పరిస్థితులు, ప్రభుత్వం సన్నద్ధతపై ఆరా తీశారు. ప్రభుత్వ ముందస్తు ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. కచ్, బనాస్కాంతా, పాటణ్, జామ్‌నగర్ జిల్లాల్లో పౌరుల భద్రత గురించి తీసుకున్న చర్యలపై సీఎం పటేల్ ప్రధానికి వివరించారు..అవసరమైతే సరిహద్దు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మోదీ సూచించారు..

# జోహార్ మురళీనాయక్

అమరావతి: పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన జవాను మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర వేదనను కల్గించిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం. పాకిస్తాన్ తో యుద్ధంలో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు బిగ్ సెల్యూట్. మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. మురళీ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.

## పాక్, భారత్ మధ్య సింధూ జలాల ఒప్పందం

మొదటిపేజీ తరువాయి...

అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం ప్రాధా న్యం సంతరించుకుంది. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకో వడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు- వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులుగా ఉంది. సింధు నదితోపాటు- దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పంద నియమ నిబంధనలపై పునఃసమీక్ష జరపాల్సి ఉందని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. 1960లో ఒప్పందం కుదిరిన నాటికి, ఇప్పటికీ రెండు దేశాల జనాభాలో, తాగు, సాగు నీటి అవసరాలలో చాలా మార్పులు వచ్చాయనీ, పర్యావరణ, భౌగోళిక, రాజకీయపరంగా కూడా మార్పులు చోటు-చేసుకున్నాయని గుర్తుచేసింది. వాటిని పరిగణన లోకి తీసుకొని ఒప్పందాన్ని సమీక్షించాల్సి ఉందని భారత్ స్పష్టంచేసింది. అయితే, దీనిపై పాక్ మాత్రం వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా పహల్గాం దాడితో ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

# రైతు ఆదాయం పెంపొందేలా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి09:** రైతులు శాస్త్రీయ పంట సాగులే కాకుండా భూసారం సంరక్షించుకునే విధంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మ్యాట్రిక్స్ సి.ఈ.ఓ. ఉదయ్కుమార్ లతో కలిసి వ్యవసాయ డివిజనల్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, మండలం వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన పట్టు పరిశ్రమశాఖ అధికారులు, సూక్ష్మ నీటిపారుల శాఖ జిల్లా సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ పంటలైన వరిధాన్యం వంటి పంటలను మార్పు లేకుండా సాగు చేయడం వలన భూసారం దెబ్బతింటుందని, పంట మార్పిడి విధానాన్ని అవలంభించడం వలన భూసారం పెంపొందించడంతో పాటు భూగర్భ జలాలను కాపాడుకోవచ్చని తెలిపారు. పప్పు ధాన్యాలు, మొక్కజన్న, కూరగాయల సాగు, వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా అధిక దిగుబడితో ఆదాయం పొందడమే కాకుండా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం పంట సాగు ప్రారంభం ఆలస్యం కావడంతో అకాల వర్షాల కారణంగా నష్టం జరుగుతుందని, ముందుస్తుగా పంట సాగు ప్రారంభించినట్లయితే ప్రకృతి వలన కలిగే నష్టాల నుండి బయట పడవచ్చని తెలిపారు. ఖరీఫ్లో సన్నరకం వడ్ల పంట సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని, రబీ సీజన్ లో పంట మార్పిడిని ప్రోత్సహించి అధిక ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలో ఫెర్టిలైజర్, విత్తనాల నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని, ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు, ఆఫ్లైన్ నిల్వలను పరిశీలించాలని, మండలంలో కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల ద్వారా అధిక దిగుబడి సాధించి ఆదాయం పొందుతున్న రైతుల ద్వారా రైతువేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసిన రైతులకు పంట సాగు మెళకువలు, దిగుబడి, మార్కెటింగ్, కనీస మద్దతు ధర ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అటవీ జంతువుల నుండి పంట నష్టానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో పామాయిల్ పంట సాగు చేసేలా రైతులకు వివరించాలని, గిరిజన ప్రాంతాలు, అటవీ, పోడు భూములలో వెదురు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని, మిగతా అనువైన ప్రాంతాలలో కూరగాయలు సాగు చేసేలా చూడాలని తెలిపారు. పప్పుధాన్యాలు పంట సాగులో దిగుబడి అంచనా వేసి అధిక మొత్తంలో ఉన్నట్లయితే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవకాశం ఉన్న రైతులు పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి రోజు పంట సాగు ప్రక్రియను పర్యవేక్షిస్తూ ప్రతి చర్యను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పంట సాగులో సందేహాలు, అనుమానాలు ఉన్నా, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి09:** టూర్ ప్రోగ్రామ్లో భాగంగా జిల్లాలోని జైపూర్లో గల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అతిథి గృహంలో రాత్రి బసకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా న్యాయమూర్తులు, డి.సి.పి. ఎ.భాస్కర్, సింగరేణి అధికారులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# జిల్లాలో వేగంగా ధాన్యం సేకరణ

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి09:** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 251 కేంద్రాలు ద్వారా 7 వేల 990 మంది రైతుల వద్ద నుండి 65 వేల 970 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 39 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 355 లారీల ద్వారా 1 వేయి 600 నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 56 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# నెరవేరిన ములకలపల్లి వాసుల దశాబ్దాల కల..

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



కమాన్ పూర్ మే 9. : కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి వాసుల కల అయినా రేషన్ షాప్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో నెరవేరింది. దీంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. వివరాలకు వెళితే జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ములకలపల్లి వాసులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జూలపల్లి కి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునేవారు గ్రామానికి చెందిన తీగల రాజయ్య తో పాటు పలువురు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జిల్లా కలెక్టర్ ద్వారా ములకలపల్లికి రేషన్ షాపును కేటాయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా తీగల రాజయ్య మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా జూలపల్లి నుండే సరుకులు తెచ్చుకునే వారమని ప్రస్తుతం గ్రామంలో రేషన్ షాప్ ఏర్పడడంలో మంత్రి శ్రీధర్ బాబు కీలకపాత్ర వహించాలని ఆయనకు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలెవల్లి దశరథం, గున్నాల శ్రీనివాస్ చిరంజీవి, గౌడ్,మండదనమ్మ, తీగల వరలక్ష్మి వడ్డే మల్లికాంబ గుడిసెల లక్ష్మి దుర్గమ్మ అనూష తీగల సరోజన గొల్లపల్లి కుమార్ బొల్లెపల్లి వెంకటేశం పల్లి సదయ్య నాగరాజు స్వరూప మోత్కూరి కుమార్ , వడ్డేపల్లి సతీష్ వడ్డేపల్లి నరసయ్య పులి రాయసం మెట్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా భద్రతాచర్యలు

శ్రీశైలం: శ్రీశైల దేవస్థానం పరిధిలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు భద్రతా విభాగాన్ని ఆదేశించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ అన్నిచోట్ల కూడా భద్రతా తనిఖీలు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు.భద్రతా చర్యలలో పోలీస్ శాఖవారి పూర్తి సహాయ సహకారాలు పొందాలని భద్రతా విభాగపు పర్యవేక్షకులకు సూచించారు. ముఖ్యంగా దేవస్థానం టోల్ గేట్ వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలన్నారు.అదేవిధంగా క్యూకాంప్లెక్సు, క్యూలైన్ల ప్రవేశద్వారం, ప్రధానాలయం, క్షేత్రపరిధిలోని జనసమ్మర్థ ప్రదేశాలు, సాక్షిగణపతి, హఠకేశ్వరం, పాలధార – పంచదార, శిఖరేశ్వరం మొదలైనచోట్ల కూడా భద్రత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.కంట్రోల్ రూము సిబ్బందికూడా జాగరూకతతో అన్ని ప్రాంతాలను పరిశీలిస్తూ, ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందికి తగు సూచనలు ఇస్తుండాలన్నారు. క్షేత్రపరిధిలోని ఆయా ప్రదేశాలన్నీ ప్రస్ఫుటంగా కనపడేవిధంగా సీసీ కెమెరాల నిఘాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని కూడా కార్యనిర్వహణాధికారివారు ఆదేశించారు.కాగా భద్రతా చర్యలలో భాగంగా ఈ రోజు 09.05.2025 శుక్రవారం ఉదయం నుంచే దేవస్థానం టోల్ గేట్ వద్ద భద్రతా చర్యలు మరింత పకడ్బందీగా చేపట్టబడ్డాయి. శ్రీశైలక్షేత్రానికి వచ్చే ప్రతీ వాహనాన్ని కూడా భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతోంది. ఇటీవల దేవస్థాన భద్రతా సిబ్బందికి అయిదురోజులపాటు శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.భద్రతా విషయమై సిబ్బందికి మరింత అవగాహన కలిగించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా పోలీస్ శాఖ వారిని దేవస్థానం కోరడం జరిగింది. తదనుగుణంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు డీఎస్పీ శ్రీ ఆర్.రామాంజీనాయక్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖవారు ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహనను కల్పించారు.దేవస్థానంలో విధులు నిర్వహించే మొత్తం భద్రతా సిబ్బందిని రెండు బృందాలుగా విభజించి ఈ శిక్షణను ఇవ్వడం జరిగింది.శిక్షణా కార్యక్రమములో క్యూలైన్ల నిర్వహణ, ఉత్సవాల సమయాలలో రోప్ పార్టీ విధులు, పెట్రోలింగ్ చేసే విధానం, వైద్యపరంగా అత్యవసర పరిస్థితులలో మెడికల్ ఎమర్జెన్సీ సమయాలలో చేయాల్సిన ప్రథమచికిత్స, సీసీ కెమెరాల సర్వేలెన్స్, అగ్నిమాపక పరికరాల వినియోగం, ఇన్సిడెంట్ రిపోర్టింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.



## లంచం తీసుకుంటు ఏసీబీ కి దొరికిన లైన్‌మెన్

హైదరాబాద్: హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లోని ఈజి ఎస్ పి డిసి ఎల్, గోల్నాక సెక్షన్‌లోని లైన్‌మెన్ వి. శివ మల్లేష్, కమర్షియల్ విద్యుత్ కనెక్షన్ అందించడానికి అధికారిక అనుకూలంగా వ్యవహరించ దానికి మరియు ఫిర్యాదు దారుడి పాత విద్యుత్ మీటర్‌లో గుర్తించిన అవక తవకలకు సంబంధించి ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఉండటానికి పి. సంతోష్ అనే ప్రైవేట్ వ్యక్తి ద్వారా ఫిర్యాదు దారుడి నుండి రూ. 50,000 లంచం డిమాండ్ చేసి రూ. 30,000 తీసుకుంటున్నందుకు తెలంగాణ ఏసీబీ అధికారుల చేతికి చిక్కారు.





# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

**జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం**
**ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన**
**స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం**
**ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



ఖమ్మం,మే9: ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ-సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికివచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబందు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.



# అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

**యుద్ధంలో నా సేవలు అందిస్తా**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన**




హైదరాబాద్,మే9: పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను ఛేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

# ఉపాధి హామీపై తెలుగు రాష్ట్రాలు కీలక నిర్ణయాలు



విజయవాడ, మే 9: ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం శ్రామికుల పరిహారం, సిబ్బంది వేతనాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ఏపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులు పనిప్రదేశాల్లో చనిపోతే వారికి చెల్లించే ఎక్స్ గ్రేషియాను రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచింది. ఈ మేరకు ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది.పని ప్రదేశాల్లో గాయపడి శాశ్వత వైకల్యం చెందితే పరిహారాన్ని రూ.1 లక్షకు పెంచారు. గాయపడటం ద్వారా పూర్తిగా మంచానపడితే రూ.2 లక్షల పరిహారం అందిస్తారు. పని ప్రదేశాల్లో 'ఆరేళ్ల లోపు పిల్లలు గాయపడి వికలాంగులైతే పరిహారం రూ. లక్షకు పెంచుతూ సవరణ జీవో జారీ చేశారు.తెలంగాణలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి పెండింగ్ లో ఉన్న వేతనాలపై ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాలుగు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలతో సహా మొత్తం 3,200 మందికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు రూ.62 కోట్లు విడుదల చేసింది. ఈ నిధుల ద్వారా పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలను చెల్లించనున్నారు.నాలుగు నెలలకు ఇబ్బందులు పడుతున్న సిబ్బందికి వేతనాలు చెల్లింపు ఊరటనిచ్చింది. ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేయాలంటే సిబ్బందికి సకాలంలో వేతనాల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని గత కొద్ది రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది నిరసనకు దిగారు. దీనిపై స్పందించిన తెలంగాణ సర్కార్ ఇవాళ నాలుగు నెలల పెండింగ్ బకాయిలను విడుదల చేసింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలోనే విజిలెన్స్ కమిటీలు ఉన్నాయి. తొలిసారి గ్రామస్థాయిలో ఈ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవల కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు ఉత్తర్వులు జారీచేశారుఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ నివేదికలపై సమీక్ష జరిపి అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఉపాధి పనుల్లో పలుచోట్ల నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ఈ ఆర్థిక సంవత్సరం పనిదినాల సంఖ్యను 6.5 కోట్లకు తగ్గించింది. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు గ్రామస్థాయి నిఘా కమిటీల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఒక్కో గ్రామస్థాయి కమిటీలో 5గురు చొప్పున ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు. పొరుగు గ్రామాల్లోని వారినే ఈ కమిటీలో సభ్యులుగా నియమిస్తారు. ఈ కమిటీలు వారానికి ఒకసారి ఉపాధి హామీ పనులను పరిశీలించి, పనుల మంజూరు, కూలీల హాజరు, చెల్లింపులపై ఆరా తీస్తారు. ఈ వివరాలను మండల పరిషత్ అధికారులకు పంపిస్తారు. మండల అధికారులు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతారు. అవకతవకలు జరిగితే కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు.

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్..

విజయవాడ, మే 9: తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోందిఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. ప్రస్తుతం 10 నెలల పాలన పూర్తి చేసింది. 11వ నెలలో అడుగు పెట్టింది. ప్రస్తుతం పాలనపై పట్టు సాధించింది. ఈ నెల నుంచి కీలక సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. మరోవైపు మిత్రపక్షాలకు సైతం రాజకీయంగా అవకాశం కల్పించి మరింత పట్టు సాధించాలని చూస్తోంది. జనసేనతో పాటు బిజెపికి అవకాశాలు కల్పించి ఆ రెండు పార్టీలు తమకు వెన్నుదన్నుగా నిలవాలని టిడిపి భావిస్తోంది. అందుకు తగ్గట్టుగా వ్యూహాలు రూపొందిస్తోంది. తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం గా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం హోదాను పవన్ కళ్యాణ్ కు కల్పించారు. మరోవైపు క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు తాజాగా నాగబాబుకు పదవి ఇవ్వడం ద్వారా ఆ స్థానం భర్తీ కానుంది. అయితే ఇదే సమయంలో బిజెపి నుంచి సైతం ఒక మంత్రి పదవి డిమాండ్ వచ్చింది. అందుకే బిజెపికి స్థానం కల్పించేందుకు, నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు విస్తరణ ప్రకటన చేయనున్నారు సీఎం చంద్రబాబు. నాగబాబుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఆయనకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వడమే తరువాయిగా ఉంది. మరోవైపు బిజెపి సైతం మంత్రి పదవి కోరుకుంటుంది.దీంతో మంత్రివర్గ కూర్పు జటిలంగా మారింది.2024 జూన్ లో టిడిపి కూటమిఅధికారంలోకి వచ్చింది. 164 అసెంబ్లీ స్థానాలతో కూటమి అధికారంలోకి రాగలిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలకే పరిమితం అయింది. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. మంత్రివర్గంలో సైతం మూడు పార్టీలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు అవకాశం కలిగింది. బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ కు ఛాన్స్ దక్కింది. తెలుగుదేశం పార్టీ 20 మంది మంత్రి పదవులు దక్కించుకున్నారు. క్యాబినెట్ లో ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. అదే పదవిని నాగబాబు ద్వారా భర్తీ చేయనున్నారు. మరోవైపు టిడిపికి చెందిన ముగ్గురు మంత్రులు పదవులు వదులుకుంటారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా కోస్తా, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముగ్గురు మంత్రి పదవుల నుంచి వైదొలుగుతారని ప్రచారం జరుగుతోంది.అయితే ఈసారి మంత్రివర్గంలో చాలామంది సీనియర్లకు అవకాశం చిక్కలేదు.కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పదిమంది వరకు క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే టిడిపికి చెందిన ఓ ముగ్గురు మంత్రులపై వేటుపడనున్నట్లు తెలుస్తోంది. సంబంధిత మంత్రులకు ముందుగానే చెప్పుకొచ్చారని.. ఏడాదిలో పనితీరు బాగానే ఉంటే కొనసాగిస్తామని హామీ ఇచ్చారని.. ప్రస్తుతం వారి పరిస్థితి బాగా లేకపోవడంతో మార్చే అవకాశం వచ్చిందని తెలుస్తోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న నేపథ్యంలో ఇటువంటి సాహస నిర్ణయం.. తీసుకుంటారో? లేదో? చూడాలి.


# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు..

## పంజాబ్, లేహ్‌లో విద్యాసంస్థలకు సెలవులు..!




ఢిల్లీ,:భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పంజాబ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. పాకిస్తాన్‌తో 532 కిలోమీటర్ల సరిహద్దును పంచుకొనే ఈ రాష్ట్రం పాకిస్తాన్‌తో 532 కిలోమీటర్ల సరిహద్దును పంచుకునే పంజాబ్ అన్ని విద్యా సంస్థలను మూసివేయాలని, పరీక్ష లను రద్దు చేయాలని ఆదేశించింది. జలంధర్‌లోని ఐకే గుజ్రాల్ పంజాబ్ టెక్నికల్ యూనివర్సిటీ ఊహించని పరిస్థితుల కారణంగా సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. సవరించిన పరీక్షల షెడ్యూల్‌ని పరీక్షలు మళ్లీ నిర్వహించే ఐదురోజుల ముందు ప్రకటిస్తామని పేర్కొంది. మరో వైపు ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ఓ కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర విద్యా మంత్రి హర్జోత్ సింగ్ బెయిన్స్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల దృష్టా పంజాబ్ అంతటా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలన్నీ మూడురోజులు మూసివేయాలని ఆదేశించినట్లు తెలిపారు. పంజాబ్‌లోని ఆరు సరిహద్దు జిల్లాలైన ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్, తర్న్ తరణ్ జిల్లాలో గురువారం బ్లాక్‌అవుట్స్ విధించారు. ఆయా చోట్ల పాక్ డ్రోన్లు దాడికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఆయా డ్రోన్లను భారత్ కూల్చివేసింది. పంజాబ్-హర్యానా ఉమ్మడి రాజధాని చండీగఢ్‌లో అధికారులు శనివారం వరకు అన్ని పాఠశాలలను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. బీఎస్ఎఫ్ ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో ఓ చొరబాటుదాడిని అడ్డుకుంది. శుక్రవారం తెల్లవారు జామున భారత్-పాక్ అంతర్జాతీయ సరిహద్దును దాటుతుండగా కాల్చి చంపింది. సింగ్ వాలా బీఎస్ఎఫ్ పోస్ట్ పక్కన ఉన్న గేటు వద్ద చొరబాటు ప్రయత్నాలను గుర్తించారు. పంజాబ్ ప్రభుత్వం పోలీసులు సిబ్బంది సెలవులను రద్దు చేసింది. ప్రభుత్వం, మూడు కోట్ల మంది పంజాబీలు భారత సైన్యానికి అండగా నిలబడ్డారని పంజాబ్ ఆమ్ ఆద్మీ చీఫ్ అమన్ అరోరా పేర్కొన్నారు. భద్రతా బలగాల తర్వాత పంజాబ్ పోలీసు పోలీసులు సిద్ధంగా ఉన్నారని అరోరా తెలిపారు. పంజాబ్ పాకిస్తాన్‌తో 532 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును పంచుకుంటుందన్నారు. ప్రజా భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదని.. అయితే, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం పంజాబ్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అలాగే, ఈ నెల 9, 10 తేదీల్లో లేహ్ పరిపాలన శుక్రవారం ప్రకటించింది. లేహ్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు రాబోయే రెండు రోజులు మూసివేస్తామ ని లేహ్ డిప్యూటీ కమిషనర్ సంతోష్ సుఖ్‌దేవా తెలిపారు.

# నియోజకవర్గాల్లో నేతలను నిలబెట్టుకోవడం ఎలా..



విజయవాడ, మే 9,: వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు క్యాడర్ ను రక్షించుకోవడం కంటే లీడర్లను కాపాడుకోవడం పెద్ద టాస్క్ గా మారింది. గత ప్రభుత్వ హయాంలో తాను అనుసరించిన పద్ధతులు ఇప్పుడు తనకే బెడిసి కొడతాయని ఊహించలేదు. వైసీపీ అధికారంలో ఉండగా కన్నూమిన్నూ కానరాకుండా అక్రమ కేసులు బనాయించారు. కోడెల శివప్రసాద్ మరణం నుంచి అన్ని రకాలుగా జగన్ పార్టీ నేత లను ఇబ్బంది పెట్టారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమతో పాటు చంద్రబాబు నాయుడును కూడా అరెస్ట్ చేసి జైలులో పడేశారు. అప్పట్లో ఆ కాసేపు ఆనందం అనుభవించినా దాని ఫలితం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పష్టంగా తెలుస్తుండటంతో కొంత ఇబ్బంది పడుతున్నారు. కీలక నేతలందరిపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు. పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్, జోగి రమేష్ లు అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. ఇంకా లైన్ లో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు క్యూలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిధున్ రెడ్డితో పాటు ఆర్కే రోజా, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఇలా వరసగా నేతలపై కేసులు నమోదవుతున్నాయి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిలు అయితే పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారు. మద్యం కేసులో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మెడపై కత్తి వేలాడుతుంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ ఆక్రమణ కేసులునమోదువుతున్నాయి. పేర్నినానిపై కేసు నమోద యినా ఆయన జైలుకు వెళ్లకుండా ముందస్తు బెయిల్ తెచ్చుకునారు. ఈ నేపథ్యంలో మిగిలిన నేతలు చాలా వరకూ మౌనంగానే ఉంటున్నా రు. మరో నాలుగేళ్లు కూటమి ప్రభుత్వం కేసులను తట్టుకోవడం కష్టమని భావించి నియోజకవర్గాలకు దూరంగానే ఉంటున్నారు. వీరంతా హైదరాబాద్ లోనే ఎక్కువగా మకాం పెట్టారు. కొందరు బెంగళూరుకు వెళ్లి తమ వ్యాపారాలు చూసుకుంటున్నారు. ఇక సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతలపై కూడా భూకబ్జాల ఆరోపణలు రావడంతో ఎప్పుడైనా అదుపులోకి తీసుకునే అవకాశముందంటున్నారు. అయితే కొన్ని కేసుల్లో సజ్జల ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఇంకా గత వైసీపీ ప్రభుత్వంలో రెచ్చిపోయిన వారిని ఎవరినీ వదలకుండా కేసులు పెడుతుండటంతో ఆ ప్రభావం మామూలు నేతలపై కూడా పడింది.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యా లను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నా నేతలు అందుబాటులో ఉండటం లేదు. క్యాడర్ కు సరైన డైరెక్షన్ చేసేవారు కూడా నియోజక వర్గంలో కరువయ్యారు. దీంతో వైసీపీ కీలకమైన నియోజకవర్గాల్లోనూ బలహీనంగా మారింది. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు నష్టపోయినా వారిని ఓదార్చేందుకు ఒకరిద్దరు నేతలు మినహా ఎవరూ పెద్దగా రియాక్ట్ కాకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వైసీపీ మరింతగా వీక్ అవుతుంది. ఈ పరిస్థితుల్లో తాను బయటకు వస్తే తప్ప నేతలు సెట్ అయ్యే పరిస్థితి లేదు. కానీ తాను జిల్లాల పర్యటన చేసేందుకు ఇంకా జగన్ సమయం తీసుకుంటున్నారు. దీంతో నేతలను దారిలో పెట్టడం జగన్ కు పెద్ద టాస్క్ గా మారింది. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.


# జూన్ నుంచి కొత్త రేషన్ కార్డులు




విజయవాడ, మే 9: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తకార్డులు, ఉన్న కార్డుల్లో మార్పులు చేర్పులపై కదలిక మొదలైంది. నూతన రైస్ కార్డుల జారీ, మార్పులు చేర్పులకు సంబంధించి మొత్తం ఆరు రకాల సేవలు బుధవారం నుంచి ప్రారంభం అవుతాయి. ఈ మేరకు రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన జారీ చేశారు.కొత్త రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం, కార్డులను సరెండర్ చేయడం ఇలా ఆరు రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. వారం రోజుల తుదుపరి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డుల జారీకి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల వల్ల నూతన కార్డుల జారీని నిలిపేశారని చెప్పారు. ఆ తర్వాత ఈకేవైసీ తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల కారణంగా కొత్త కార్డుల జారీ ఆలస్యమైందన్నారు. ఇప్పటి వరకు 94.4 శాతం మేర ఈకేవైసీ ప్రక్రియ పూర్తైంది. అందుకే నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించామన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయి.ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు, 80 సంవత్సరాలు పైబడిన వారికి ఈకేవైసీ చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించామని వివరించారు. దీని వల్ల దాదాపు 6,45,765 మంది దూరంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా ఇప్పటికే 3,94,08,070 మంది తమ రైస్ కార్డులో మార్పులు చేర్పుల కోసం నమోదు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్‌తో స్మార్టు రైస్ కార్డులు జారీ చేస్తారు. ఆ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలన్నీ ఉంటాయి. ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపిస్తాయి. డేటా బేస్‌కి ఈ కార్డును లింక్ చేయడం వల్ల సిస్టమ్‌లో ఆటోమేటిక్‌గా అప్డేట్ అవుతుంది.

# పివోకే స్వాధీనంతో పాక్‌కు బుద్ధి చెప్పాలి !

ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాంయగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ధ ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్దిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.



# హై అలర్ట్.. భద్రత కట్టుదిట్టం

**మతపరమైన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా**
**సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలి**
**సిబ్బందికి ఉన్నతాధికారుల ఆదేశాలు**

హైదరాబాద్: భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధవాతావరణం నేపథ్యంలో నగరంలో హై అలర్ట్ కొనసాగుతున్నది. సిటీలో ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. మతపరమైన ప్రదేశాలు, ప్రార్థన మందిరాలు, ప్రభుత్వ కార్యాలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పోలీసు బలగాలతో పాటు ఇంటెలిజెంట్, స్పెషల్ బ్రాంచ్, డాగ్ స్కాడ్ తదితర విభాగాలు రంగంలోకి దిగాయి. సున్నిత మైన ప్రాంతాల్లో భద్రత మరింత కట్టుదిట్టం చేశారు. 24/7 సీసీ కెమెరాలు పనిచేసేలా మానిటరింగ్ చేస్తున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, గచ్చిబౌలి స్టేడియం, ఐటీ కారిడార్, హైటెక్ సిటీపై ప్రత్యేక నిఘా పెట్టారు. హైదరాబాద్‌లో హై అలర్ట్ కొనసాగుతోంది. భారత్ పాక్ మధ్య పరిణామాల నేపథ్యంలో నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. కీలక స్థావరాలు, సైనిక కంటోన్మెంట్లు, ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిఘా పెంచారు. సిటీలో మతపరమైన అల్లర్లు తలెత్తకుండా ముందస్తుగా గతంలో ఇటువంటి అల్లర్లను ప్రోత్సహించిన వారిని గుర్తించి వారిపై కన్నేశారు. పాతబస్తీ, కంటోన్మెంట్, సైదాబాద్, మలక్‌పేట వంటి ప్రాంతాల్లో పోలీసు భద్రత కొనసాగుతోంది. సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వస్తున్నారు. నగరంలో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో అనుకూలతను బట్టి ఆయాప్రాంతాల్లో స్థానికుల సహకారం తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ఇప్పటివరకు పాకిస్థాన్ విషయంలో కొంత సానుకూలంగా స్పందించిన వారిని కూడా గుర్తించి వారిపై కూడా దృష్టిపెట్టినట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో నగరంలో శాంతిభద్రతలు కాపాడడంతో పాటు యుద్ధవాతావరణం తలెత్తితే ప్రజ లు తమను తాము రక్షించుకోవడం, పోలీసుల చర్యలపై ఎప్పటికప్పుడు జోనల్ ఆఫీసర్లతో సీపీ సమీక్ష నిర్వహిస్తున్నారు.

ప్రార్థన మందిరాలపై ప్రత్యేక దృష్టి..: నగరంలోని ప్రార్థన మందిరాల వద్ద ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా ముందస్తుగా అన్ని ప్రాంతాల పోలీసులను అలర్ట్ చేశారు. ముఖ్యంగా మతపరమైన ప్రదేశాల చుట్టూ నిఘా పెంచారు. స్థానిక, డివిజనల్, జోనల్ స్థాయిలోని నైట్ డ్యూటీ అధికారులు రాత్రివేళల్లో తమ ఏరియాల్లోని ముఖ్యమైన ప్రార్థన ఆలయాలను సందర్శించి తనిఖీలు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం. ఎక్కడైనా ఏదైనా అనుమానాస్పద వస్తువు కనిపిస్తే వెంటనే తొలగించాలని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తగా మతపరమైన స్థలానికి ఏదైనా నష్టం జరిగితే దానిని వెంటనే సరిదిద్ది అక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ విషయంలో లోకల్ అధికారులే కీలక పాత్ర పోషించాలని, ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో టచ్‌లో ఉండాలని, ముఖ్యమైన సమాచారం ఉంటే క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకొని సీపీ వరకు ఎవరికైనా వెంటనే తెలిపేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో మతపరమైన అల్లర్లకు కారణమైనవారు కానీ, అందుకు ప్రేరేపించినవారు, అందులో పాల్గొన్నవారు ఎవరున్నా వారిపై నిఘా పెట్టినట్లు ఓ పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించి వారి భాగస్వామ్యంతో ఎటువంటి పరిస్థితినైనా గట్టెక్కించగలమని ఆ అధికారి అభిప్రాయపడ్డారు.

# నీళ్లు లేకుండా వరి



హైదరాబాద్, మే 9,: వరి సాగులో హైదరాబాద్ శాస్త్రవేత్తలు అద్భుతం చేశారు. కరువును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే వంగడాలను సృష్టించారు. ధన్ 100 వరి రకం 30శాతం అధిక దిగుబడినిస్తుందని రాజేంద్రనగర్ ఐఐఆర్‌ఆర్ తెలిపింది. ఈ పూసా రైస్ డీఎస్‌టీ1 గా చెప్పుకునే వరివంగడం కరువు, చౌడును తట్టుకుని నిలబడుతుంది. అన్నింటికంటే ఇది 20 రోజులు ముందే చేతికొస్తుందని, ఇది రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉ ంటుందని వెల్లడించారు. ఈ మేరకు క్రిస్పర్?కాస్9 అనే జీనోమ్?ఎడిటింగ్ సాంకేతికతతో అభివృద్ధి చేసిన రెండు వరి వంగడాలను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు. ఇది ప్రపంచంలోనే తొలి జన్యు సవరణ వరి రకంగా పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, భూతాపం తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుందని చెప్పారు. 'దేశంలో ప్రజాదరణ పొందిన సాంబ మసూరి వంగడానికి జన్యుసవరణ చేసి ధన్ 100 (కమల)' రకాన్ని అభివృద్ధి చేశాం. 'క్రిస్పర్'ను వినియోగించి సాంబ మసూరిలోని సైటోకినిన్ ఆక్సిడేస్ జన్యువుకు సవరణ చేశాం. సుమారు 3 ఏళ్లు పట్టింది. 2 ఏళ్లు వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరీక్షలు చేశాం. ప్రస్తుతం మావద్ద ఈ రకానికి సంబంధించి మూల విత్తనాలు ఉన్నాయి. విత్తనాల విడుదలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నాం. 19 శాతం పెరుగుదల తోపాటు 20 రోజుల ముందే పరిపక్వతకు వచ్చింది. ఈ వరి బలమైన కాండాలను కలిగివుండటంతో కరువును తట్టుకుని నిలబడుతుంది' అని డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌతియా స్పష్టం చేశారు.

# మే 20నుంచి మున్సిపల్ ఉద్యోగుల సమ్మె



తిరుపతి, మే 9,: ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు నోటీసులు ఇచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు సహా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు మంగళవారం పురపాలక శాఖ అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మరోవైపు గతేడాది కూడా ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రులతో జరిపిన చర్చలు సఫలం కావటంతో అప్పట్లో సమ్మె విరమించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20వ తేదీ నుంచి ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. ఇప్పటికే అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మంగళవారం మున్సిపల్ శాఖ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ గౌడ్‌కు మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు సమ్మె నోటీసులు ఇచ్చారు. కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచడంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు ప్రకటించారు. మరోవైపు 2024లోనూ ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. సమాన పనికి సమాన వేతనం సహా పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ అప్పట్లో సమ్మె బాట పట్టారు. అనంతరం ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావటంతో సమ్మె విరమించారు. కార్మికుల కొన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు అప్పటి వైసీపీ సర్కారు అంగీకరించింది. రూ.15వేల జీతంతో పాటుగా హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు కలిపి 21 వేలు ఇచ్చేందుకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది. అలాగే జీతం పెంపుదల సమయంలో కనీస వేతనాన్ని 21 వేలుగా పరిగణిస్తామని హామీ ఇచ్చింది. ఇక సమ్మెకాలంలో జీతం, కేసుల ఉపసంహరణకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది. అలాగే మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తూ చనిపోతే అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు పెంచుతామని హామీ ఇస్తారు. దీంతో అప్పట్లో మున్సిపల్ కార్మికులు సమ్మెను విరమించుకున్నారు. అయితే తాజాగా మరోసారి మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వటం ప్రాధాన్యం సంతరించుకుంది. కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్‌తో పాటుగా పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం నోటీసులు ఇచ్చింది. మరోవైపు మున్సిపల్ కార్మికులతో చర్చలు జరిపే ఆలోచనలో పురపాలక శాఖ అధికారులు ఉన్నారు. సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు

# సోషలిస్టు క్యూబాకు సంఘీభావంగా.. ఇంటికో కేజీ బియ్యం



ఫైడల్ కాస్ట్రో క్యూబా అధ్యక్షునిగా ఉన్న సమయమది. క్యూబాలో వరి పంట పండదు. దేశమంతా కేవలం చెరకు తోటలే. అందువల్ల అక్కడ పంచదార ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దాంతో క్యూబా ప్రభుత్వం ప్రతి సంవత్సరం తమ పంచదారను భారతదేశానికి పంపిస్తుంది. భారత్‌లో చెరకు తోటలకన్నా వరి పంట ఎక్కువ. దేశంలో ఎటు చూసినా వరి పొలాలే మనకు కనిపిస్తాయి. అందువల్ల క్యూబా, మన దేశం నుండి బియ్యం తీసుకెళ్లి, వాళ్ల పంచదార మనకు పంపిస్తుంది. అమెరికా ప్రభుత్వం, క్యూబా మీద కక్షతో.. క్యూబాకి బియ్యం పంపిణీ ఆపేయాలని భారత ప్రభుత్వం మీద ఆంక్షలు విధించింది. దానికి మన ప్రధాని పి.వి.నరసింహారావు బియ్యం సప్లయి ఆపేశారు. ఆ సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) దేశంలోని ప్రజా సంఘాలన్నిటికీ ఒక గొప్ప కార్యక్రమం ప్రకటించింది. అదేమిటంటే దేశవ్యాపితంగా అన్ని రాష్ట్రాలలోనూ, పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలందరూ.. ఒకే ఒక రోజు ఇంటింటికి తిరిగి.. ఒక కేజి బియ్యం సేకరించాలి. ఆ కార్యక్రమం ఎంతో ఉత్సాహంతో జయప్రదమైంది. లక్షల క్వింటాళ్ల బియ్యం సేకరించింది కమ్యూనిస్టు పార్టీ. పశ్చిమ గోదావరి జిల్లా మహిళాసంఘంగా మేం కూడా భీమవరంలో, మా మహిళా నాయకురాలు అమరజీవి సావిత్రమ్మ నాయకత్వాన నలభై మందిమి నాలుగు దళాలుగా ఏర్పడి ఒకే ఒక్క రోజు 40 క్వింటాళ్ల బియ్యం సేకరించాం. ఎంతో ఉత్సాహంగా ఆ కార్యక్రమం జరిగింది. అప్పుడు మా మహిళా సంఘానికి ఇన్‌ఛార్జి రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్.ఎస్) గారు. ఆయనే మాకు ప్లాన్ ఇచ్చి ఆ బియ్యం సేకరణ కార్యక్రమం చేయించారు. అప్పుడు కలకత్తా ఓడరేవు నుంచి రెండు ఓడల నిండా బియ్యం బస్తాలు నింపి జ్యోతిబసు ప్రభుత్వం క్యూబా పంపింది. సోషలిస్టు క్యూబా, ప్రపంచ దేశాలకే మార్గదర్శిగా, ఏ దేశంలో ఏ కష్టం వచ్చినా మాతృమూర్తిగా ఆదుకుంటుంది. మహనీయుడు కాస్ట్రో అస్తమించినా నేటికీ ఆయన అడుగు జాడలలోనే క్యూబన్ ప్రభుత్వం నడుస్తోంది. కరోనా మహమ్మారి వచ్చినప్పుడు, శత్రుదేశమైన అమెరికాతో సహా అన్ని దేశాలకు మందులను, తమ డాక్టర్లను పంపించి సహకరించింది. క్యూబాలో పదవ తరగతి వరకు విద్య, వైద్యం అందరికీ ఉచితమే. మార్క్స్ మహనీయుని కలల పంట క్యూబా. ఆ గొప్ప దేశానికి జేజేలు.

# ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై సమీక్షా సమావేశం..

**అన్ని శాఖల సమన్వయంతో... యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



రామగుండం : రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు మరియు రామగుండం కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు ఏసిపిలతో భద్రతా పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధాన మైన సంస్థల ప్రాంతాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణ వ్యవస్థ, భద్రతా వ్యవస్థను కట్టదిట్టం చేయాలని అధికారులకు పోలీస్ కమీషనర్ ఆదేశించారు. రామగుండం కమీషనరేట్ ప్రాంత రక్షణ పరంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. అని ఇండస్ట్రీయల్ సంస్థల వద్ద భద్రతను పెంచాలి. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు అన్ని భద్రత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమీషనరేట్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్., పెద్దపెల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, సుధేష్ జంకర్ సి ఐ ఎస్ ఏ సర్వర్ సిఐఎస్ఎఫ్ కమాం డెంట్, రాజు రాజు, డివై కమాండెంట్,చందన్ కుమార్ సమత ఎన్టిపిసి ఈడి లలిత్ కుమార్ ఆర్ జి వన్ జీఎం, రాముడు జిఎం. ఆర్ జి -2, ఎంసుదర్శన్ రావు ఆర్ జి త్రీ జి ఎం, ఎం శ్రీనివాస్ జి ఎం శ్రీరాంపూర్, ఉదయ్ ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం, సోమనాథ్ సంక డిజిఎం హెచ్‌ఆర్ ఎన్ టి పి సి, భగవాన్ రెడ్డి మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అనిల్ కుమార్ పెద్దపల్లి డిస్టిక్ ఫైర్ ఆఫీసర్,బి. రాంబాబు ఏ ఈ ఈ పార్వతీ పంప్ హౌస్, రాకేష్ రెడ్డి, రామగుండం, రవి రాజ్ ఐఓసీఎల్ రామగుండం, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపిఎం రమేష్ మంచిర్యాల ఐఎఫ్ఎస్సి జైపూర్ ఏసిపి ఆర్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, అధికారులు, సింగరేణి ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్, తదితర సంస్థల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధన

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం ఐటీఐ కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్

రామగుండం :యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధనకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఏటీసీ సెంటర్ నీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన ఐటిఐ కేంద్రాలలో ప్రభుత్వం ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేస్తుందని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఆధునిక విద్యా బోధన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏ.టి.సి కేంద్రంలో ఈ యంత్రాల అమరిక పనులను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ఐటిఐ లో అందుతున్న విద్యాబోధన వివరాలను కలెక్టర్ విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ ఈ.సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిని కోరుకోవడమంటే హానిని అంగీకరించినట్లా

**పాక్‌తో ఉద్రిక్తతల వేళ నటి రష్మిక పోస్ట్**

హైదరాబాద్,మే9 : శాంతిని కోరుకోవడమంటే.. హానిని అంగీకరించడం కాదని రష్మిక అన్నారు. భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ప్రశ్నించవద్దంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ఉగ్రవాదం నుంచి మనల్ని రక్షించుకునేందుకు చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్దతిచ్చే వారిని యుద్ధాన్ని కాంక్షించే వారిగా పేర్కొనొద్దు. దేశ భద్రత, న్యాయం కోసం ఆరాటపడే పౌరులు వారు. దూకుడు ధోరణి, అత్యవసర ఆత్మరక్షణకు మధ్య చాలా నైతిక భేదం ఉంటుంది. కుట్రపూరితంగా జరిగిన ఉగ్రవాద చర్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. దానికి ప్రతీకారం తీర్చుకోవడం అనేది బాధ్యతే అవుతుంది తప్ప.. అవకాశం కాదు. శాంతిని కోరుకోవడమంటే అర్థం.. జరిగిన హానిని మౌనంగా అంగీకరించడం కాదు. మనకు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకుంటు-న్న దేశాన్ని ప్రశ్నించొద్దు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పుడు కూడా స్పందించారు. ఆ వార్త విని తన హృదయం ముక్కలైందని తెలిపారు. బాధిత కుటు-ంబాలు ధైర్యంగా ఉ ండాలన్నారు. ఇక మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది.

# గిరిజన గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మంథని ప్రతినిధి, మే 09: 2025- 26 విద్యా సంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు) లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంథని గిరిజన గురుకుల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని పట్టణంలోని గిరిజన జూనియర్ కళాశాల (బాలికలు)లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మొదటి సంవత్సరానికి గిరిజన, గిరిజనేతర బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని, పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన బాలికలు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకొని రాగలరని ఆయన తెలిపారు. వివరాలకై 8333925362 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు.






# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

హైదరాబాద్, అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు- తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపేఅవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉ ంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది.కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి.

## అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
## ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు

200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్ట థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందినరామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు- చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15నయాదగిరిగుట్టఆలయాన్ని సంద ర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లి లో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మొత్తంగా తెలంగాణ టూరిజానికి ప్రాముఖ్యత ఏర్పడనుంది.


# అమ్మో..చిరుత



కర్నూలు, మే 9: నంద్యాల జిల్లాలోని నల్లమల్ల ఫారెస్ట్ సమీపంలోని ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పశువులపై పెద్ద పులులు, చిరుతల దాడులతో రైతులు విలవిలలాడుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఆవులు మృత్యువాత పడడంతో.. పొలాల వద్ద పశువులు ఉన్న రైతులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఎప్పుడు ఎటువైపు నుంచి క్రూరమృగం వచ్చి దాడి చేస్తుందోననే భయంలో బతుకుతున్నారు. వెలుగోడు పట్టణ శివారులోని ప్రజలు వరుస పెద్దపులి దాడులతో బెంబేలెత్తుతున్నారు. తెల్లవారుజామున ఓ ఆవుల మందపై దాడి చేసిన పెద్దపులి లేగదూడను చంపగా..మంగళవారం తెల్లవారుజామున మద్రాస్ కాల్వ సమీపంలో ఆవుల మందపై దాడి చేసి అదే రైతుకు చెందిన మరో దూడను చంపితింది.వరుసగా రెండు రోజులు సేవానాయక్ అనే ఒకే రైతుకు చెందిన ఆవుల మందపై పెద్ద పులి దాడి చేయడం స్థానిక రైతులను కలవరపెడుతోంది. అయితే తన పొలం వద్ద కట్టేసిన పశువులపై తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసింది. ఈ పులి దాడిలో ఒక ఆవు చనిపోయింది. అయితే ఆ ప్రాంతాంలో పెద్దపులి సంచరిస్తోందని గ్రహించిన రైతులు తమ పశువులను మరో ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ వేరే రైతు పొలంలో వాటినికి కట్టేశారు. అయితే ప్లేస్ మారుస్తే పులి రాదనుకున్నారు. కానీ మంగళవారం తెల్లవారుజామున అక్కడికి కూడా వచ్చిన పులి అదే రైతుకు చెందిన ఆవుల మందపై దాడి చేసి మరో లేగదూడను చంపేసింది. పులిని చూసి రైతులు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి పారిపోయింది. అయితే పులి దాడి చేస్తున్న సమయంలో చూసిన రైతులు దాన్ని తమ సెల్‌ఫోన్లలో రికార్డ్ చేశారు.ఇదే విషయంపై స్థానిక రైతులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పులుల, చిరుతల భారీ నుంచి తమను రక్షించాలని వేడుకుంటున్నారు. ఇక చిరుత, పెద్దపులి సంచారంతో అప్రమత్తమైన అధికారులు, స్థానిక రైతులు ఎవరూ ఒంటరిగా బయటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఉ ండకూడదని.. గుంపులుగానే ప్రజలు భయటకెళ్లాలని సూచించారు.

# యుక్త వయసు రాక ముందే లైంగిక వేధింపులు

- బాలికల పైనే అధికం
- దక్షిణాసియాలో భారత్‌దే మొదటి స్థానం
- లాన్సెట్ జర్నల్ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రపంచంలో ప్రతి ఐదుగురు బాలికలలో ఒకరు, ప్రతి ఏడుగురు బాలురలో ఒకరు 18 సంవత్సరాల వయసు నిండకుండానే లైంగిక వేధింపులకు గురవుతున్నారు. 2023లో మన దేశంలో 30 శాతం మంది బాలికలు, 13 శాతం మంది బాలురు ఈ విధమైన లైంగిక వేధింపులకు గురయ్యారని లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన ఓ విశ్లేషణ తెలిపింది. 1990-2023 మధ్య కాలంలో 200కు పైగా దేశాలలో బాలలపై జరిగిన లైంగిక వేధింపులకు సంబంధించి ఈ అధ్యయనం అంచనాలు రూపొందించింది. బాలికలపై దక్షిణాసియాలో అధికంగా లైంగిక వేధింపులు నమోదయ్యాయని తెలిపింది. ఈ ప్రాంతానికి సంబంధించి బంగ్లాదేశ్‌లో బాలికలపై లైంగిక వేధింపులు 9.3 శాతం నమోదవగా భారత్‌లో అత్యధికంగా 30.8 శాతం రికార్డయ్యాయని వివరించింది.అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ పరిశోధకులు ఈ అధ్యయనంలో భాగస్వాములయ్యారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలకు సంబంధించి సబ్-సహారన్ ఆఫ్రికాలో (సహారాకు దక్షిణంగా ఉన్న ఆఫ్రికా ఖండంలోని ప్రాంతాలు) లైంగిక వేధింపుల రేటు అధికంగా ఉన్నదని అధ్యయ నంలో తేలింది. ఈ ప్రాంతంలోని జింబాబ్వేలో 8 శాతం రేటు నమోదవగా పశ్చిమ ఆఫ్రికాలోని ఐవరీ కోస్ట్‌లో అత్యధికంగా 28 శాతం రికార్డయింది.పరిమిత సమాచారంతోనే: బాలలపై లైంగిక వేధింపులు అనేది తీవ్రమైన ప్రజారోగ్య, మానవ హక్కులకు సంబంధించిన అంశం. లైంగిక వేధింపులు జరిగినప్పుడు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. వారి మానసిక ఆరోగ్య పరిస్థితి కూడా దెబ్బతింటుంది. ఇలాంటి ఘటనలు జరకుండా ఉండాలంటే లైంగిక వేధింపులకు సంబంధించిన కచ్చితమైన అంచనాలు అవసరమని అధ్యయనం అభిప్రాయపడింది. అయితే ప్రస్తుతం కొన్ని పరిమిత దేశాలలో మాత్రమే సమాచారం అందుబాటులో ఉన్నదని, దానిలో కూడా సమగ్రత లోపించిందని, అంచనాలకు రావడంలో సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపింది. లైంగిక వేధిం పులపై అంతర్జాతీయ అంచనాలు రూపొందించిన తొలి అధ్యయనం ఇదే కావడం గమనార్హం. అందుబాటులో ఉన్న డేటా ఆధారంగానే అందులో అంచనాలు వేయడం జరిగింది.అధ్యయనం ఏం చెప్పింది ?: ప్రపంచవ్యాప్తంగా 2023లో వయసు-చిన్నారులపై లైంగిక హింస అనేది బాలికలలో 18.9 శాతం, బాలుర లో 14.8 శాతంగా ఉన్నదని తాము అంచనా వేశామని అధ్యయన రచయితలు తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న యువతీ యువకులలో మొదటిసారి లైంగిక హింసకు గురికావడం అనేది సుమారు 70 శాతం మందిలో జరిగిందని వారు చెప్పారు. లైంగిక హింస నుండి బయటపడిన వారికి జీవితాంతం అండగా ఉండడానికి, చిన్నారులకులైంగిక హింసకు తావులేనిబాల్యాన్ని అందించ డా నికి మరిన్ని సేవలు, వ్యవస్థలు అవసరమని వారు సూచించారు.

### వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని..

# ఎమ్మెల్యే మురళీ నాయక్ కూ వినతి

**టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి**

మహబూబాబాద్,09:మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రోజున టి యు డబ్ల్యూ జే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ , మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ నూ మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టుల సమస్యలను తెలియపరుస్తూ, మహబూబాబాద్ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలలో డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు అందజేసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న 58 మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని, వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఎమ్మెల్యే ను కోరడం జరిగిందని తెలుపుతూ, ఇంకా సుమారుగా ఎనబై మంది వర్కింగ్ జర్నలిస్టులు, ప్రస్తుతం మహబూబాబాద్ కేంద్రంగా పని చేస్తున్నారని, వారందరికీ ఇంటి స్థలాలు ఇప్పించాలని, ప్రజా ప్రభుత్వంలో పాత్రికేయులందరికీ న్యాయం చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జర్నలిస్ట్ లు కూడా వారి, వారి నివాస గ్రామాల్లో ఇందిరమ్మ



ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, ఆయా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలకు సూచన చేసి అర్హులైన జర్నలిస్ట్ లందరికీ మొదటి జాబితా లోనే ఇండ్లు వచ్చే విధంగా సహకరించాలని అభ్యర్థించగా , ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సానుకూలంగా స్పందించారని తెలుపుతూ , మహబూబాబాద్ నియోజక వర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని, అర్హత కలిగి ఉంటే ఖచ్చితంగా ప్రదమ ప్రాదాన్యత జర్నలిస్ట్ లకు ఇస్తానని మాట ఇవ్వడం జరిగిందని తెలుపుతూ, మహబూబాబాద్ పట్టణంలో జర్నలిస్ట్ ల ఇంటిస్థలాల అంశాన్ని కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తానని, జాబితాపై చర్చించి, జిల్లా అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

# పారిశుద్ధ్య యంత్రసామాగ్రి వినియోగం



శ్రీశైలం: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పారిశుద్ధ్య విభాగంలో వినియోగించేందుకు ఒక ఆటోను మరియు పారిశుద్ధ్య యంత్రసామాగ్రిని విరాళంగా అందజేశారు.వీటి విలువ రూ. 6,06,500/- లని స్థానిక బ్యాంకు అధికారులు తెలియజేశారు.క్షేత్రపరిధిలో ఫాగింగు చేసేందుకుగాను రూ.3.10 లక్షలు విలువ గల ఆపి ఎక్స్ట్రా క్లాసిక్ ఆటోను, క్యూకంపార్టుమెంట్ నందు భక్తులు వేచి వుండే గదులను శుభ్రపరిచేందుకు రూ.1 లక్ష విలువగల సబ్బింగ్ అండ్ డ్రైయింగ్ మిషన్ను, చెత్తాచెదారాలను, వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ. 1.65 విలువగల లిట్టర్ పిక్కర్ మిషన్ను, మరియు పార్కింగ్ ప్రదేశాలు మొదలైనచోట్ల వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ.31,500 విలువగల వ్యాక్యూమ్ క్లీనర్లను వీరు అందజేయడం జరిగింది.కాగా ఈ రోజు నుంచి ఈ సామాగ్రి వినియోగాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణములో పిక్కర్ మిషన్ మరియు వ్యాక్యూమ్ మిషన్ పనితీరును కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీ బాలకృష్ణ, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, పారిశుద్ధ్యపు విభాగపు పర్యవేక్షకులు డి. రాధాకృష్ణ, సంబంధిత గుమాస్తా ఎమ్. కార్తీక్, తదితర సిబ్బంది పాల్గొన్నారు

## మంథని డిపోలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలి

### -మంథని డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

మంథని ప్రతినిధి, మే 09: గత కొద్ది నెలలుగా మంథని డిపోలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీజీఎస్ ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు పి ఆంజనేయులు, ఆర్ రాజయ్యలు మంథని బస్ డిపో మేనేజర్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కండక్టర్లకు నాణ్యమైన టిమ్ మిషన్లు ఇప్పించాలని, అన్ని రకాల స్పేర్ పార్ట్స్ న్ను తెప్పించాలని, బస్సుల కండిషన్ ను మెరుగుపర్చాలని, మంథని బస్టాండ్ లో కార్మికులకు లంచ్ రూం ఏర్పాటు చేయాలని,ఐ టీం రిజర్వేషన్లలో పొరపాట్లను నివారించాలని, అన్ని నైట్ అవుట్ బస్సులకు డోర్లు ఫ్రీగా వేసుకునే విధంగా సరి చేయాలని, అన్ని బస్సులలో టాప్ లైట్లు సరిగా ఉండే విధంగా చూడాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.

## యుద్ధం వేళ నకిలీ మెసేజ్‌లు.. నమ్మొద్దు : పీఐబీ ఫ్యాక్ట్




న్యూఢిల్లీ : భారత్-పాక్ యుద్ధం ఉద్రిక్తతల నేపథ్యంలో.. నకిలీ వార్తలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. యుద్ధం కారణం గా.. ఏటీఎంలు మూసివేస్తున్నారంటూ వాట్సప్‌లో ఓ సందేశం చక్కర్లు కొడుతోంది. ర్యాన్సమ్‌వేర్ సైబర్ దాడి జరగొచ్చని, అందుకే రెండు నుంచి మూడు రోజులు ఏటీఎంలు మూసివేస్తారని వాట్సాప్ మెసేజ్‌లు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. దీనిపై పీఐబీ ఫ్యాక్ట్ చెక్ చేసింది. అది ఫేక్ వార్త అని స్పష్టం చేసింది. ఏటీఎంలు ఎప్పటిలాగే పనిచేస్తాయని, ఇలాంటి అసత్యవార్తలను ఎవ్వరూ నమ్మొద్దని, షేర్ చేయొద్దని పీఐబీ ఫ్యాక్ట్ సూచించింది.

జననినాదం

## ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే ఖచ్చితంగా పాటించాలి

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ : ఫ్రైడే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, రామకృష్ణాపురం నందు మలేరియా నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణ పై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా నినాదలు చెప్తూ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమల ప్రబలకుండా వాటి వ్యాప్తిని అరికట్టాలన్నారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుడమేరులో పేరుకుపోయిన వ్యర్థలను మలేరియా సిబ్బంది నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తొలగింపును, డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయడం ను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, బయాలజిస్ట్ సూర్య కుమార్ నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, మలేరియా సిబ్బంది ప్రజారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరుముతున్న యుద్ధ భయం!





ఇప్పుడు దేశ ప్రజలు రెండు భిన్న భావోద్వేగాలకు గురవుతున్నారు. పహల్గామ్ దాడికి ప్రతిగా చేసిన 'ఆపరేషన్ సిందూర్'కి జయజయధ్వానాలు పలకడం ఒకటైతే, దేశంలో యుద్ధ మేఘాలు సృష్టిస్తున్న భయాందోళన రెండోది. ముఖ్యంగా సరిహద్దు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడేం జరుగుతుందోనన్న భయాందోళనలు వెన్నాడుతున్నాయి. 'సిందూర్'కి ప్రతిగా ప్రత్యర్థి దేశం జనావాసాలపై దాడులు జరపటం దారుణం. వారి విచక్షణారహిత దాడికి కాశ్మీర్‌లోని కొండ ప్రాంతం పూంచ్ గ్రామం అతలాకుతలమైంది. ఆ ప్రాంతాన్ని కవర్ చేసిన ఓ అంతర్జాతీయ మీడియా ఆ దృశ్యాలను ప్రసారం చేస్తున్నప్పుడు ఓ మహిళ ఏడుస్తూ 'ఇది పెను విపత్తు' అని గట్టిగా అరవడం కనిపించింది.

కుప్పకూలిన భవానాలు, పెద్ద పెద్ద పగుళ్ల ఏర్పడిన గోడలు, దుమ్ము, ధూళితో.. రక్తంతో తడిసిన బట్టలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. 'నేను కూడబెట్టుకున్నదంతా నేలమట్టమైంది' అన్న రోదనలు అక్కడ వినిపిస్తున్నాయి. 'సిందూర్' జరిగిన గంటల వ్యవధిలోనే మే 7 బుధవారం అర్ధరాత్రి కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడి జరిగింది. ఉదయం 11:30 నిమిషాల వరకు బాంబుల మోత మోగింది. ఈ ఘటనలో 11 మంది అమాయక కాశ్మీరీ పౌరులు మరణించారు. వారిలో పిల్లలు కూడా ఉన్నారు. 40 మందికి పైగా పౌరులు గాయపడ్డారు.

ఈ దాడి గురించి పూంచ్ గ్రామ వాసి రమీజ్ చౌదరి ఇలా చెప్పారు. 'ఇప్పుడు జరిగిన దాడి 40 ఏళ్లల్లో మేము ఎప్పుడూ చూడలేదు' అని ఆయన చెబుతున్నప్పుడు భయంతో గొంతు వణికింది.

యుద్ధం తాలూకు ఈ భయానక పరిణామాలు ముందుగా కాశ్మీర్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో కనిపించాయి. అక్కడ జరిగిన బాంబు దాడులను ప్రత్యక్ష సాక్షులు ఇలా వివరించారు. 'మొదట మేము ఆ శబ్ధాలను ఉరుములు అనుకున్నాం. ఆకాశం గర్జించినట్లు మాకు వినపడింది' అని పూంచ్‌లోని చందక్ గ్రామానికి చెందిన 22 ఏళ్ల అల్తాఫ్ అమీన్ చెప్పారు.

మాకు యుద్ధం వద్దు..: భారత్-పాక్ సరిహద్దు ప్రాంతం ఎల్‌ఓసీ నుండి పూంచ్ కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దాడి తరువాత అక్కడ రక్తం మడుగులో తడిసిన టీనేజ్ బాలుడి మృతదేహాన్ని వ్యాన్‌లో ఎక్కించడం వీడియోలో కనిపించింది. అతని ఒక చెయ్యి పూర్తిగా విరిగిపోయి ఉంది. అదే వీడియోలో విడివిడి భాగాలతో రక్తం ముద్దయిన ఓ బాలుడి శవం చూడడానికే భయంకరంగా ఉంది. బాంబు దాడిలో అతని తల పూర్తిగా ఛిద్రమైంది. ఈ పరిణామాలే ఆ ప్రజలను యుద్ధం నుండి దూరంగా ఉంచమని వేడుకుంటున్నాయి.

'మాకు బాంబు మోతలు కొత్తవి కాదు.. కానీ, 2003 కాల్పుల విరమణ తరువాత చోటుచేసుకున్న ఈ పరిణామాలు చాలా భయంకరంగా కనిపిస్తున్నాయి' అంటూ ఆ గ్రామస్తులు వేరే ప్రాంతాలకు గుంపులు గుంపులుగా తరలిపోతున్నారు. పూంచ్ జిల్లా నుండి దాదాపు 260 కిలోమీటర్ల దూరంలో ఉత్తర కాశ్మీరంలో బారాముల్లా జిల్లా ఉంది. అక్కడి సరిహద్దు గ్రామం సలామాబాద్ ఉరి వాసులు ఈ దాడులతో భయాందోళనలకి గురై పిల్లాపాపలతో ఊరు వదిలి పోతున్నారు. పర్వత ప్రాంతమైన సలామాబాద్‌లో బాంబు దాడికి చాలా ఇళ్ల ఇంటిపైకప్పులు ఎగిరిపడ్డాయి. మంటలు ఎగిసిపడి చుట్టుపక్క గ్రామాలను కూడా శిథిలం చేశాయి. ఈ దాడితో తన ఇద్దరు కుమార్తెలతో ఊరి వదిలిపోతున్న అహ్మద్ ఇలా అన్నారు. 'మేము చాలా భయపడుతున్నాం. మేము చనిపోతామా? మాకు రక్షణ లేదా? ఎక్కడికి వెళ్లాలి. దిక్కుతోచడం లేదు' అని అతను రోదిస్తూ చెప్పాడు. 80 ఏళ్ల గులాం మహ్మద్ చోపాన్ మాట్లాడుతూ 'రాత్రి వేళ జరిగిన ఈ దాడికి తెల్లవారే సరికి ఊరు ఖాళీ అయిపోయింది. ఇప్పుడు నేను కూడా ఈ వయసులో ఇల్లు వదిలి పోవాల్సి వస్తోంది. ఇది నాకు చాలా బాధకరమైన సందర్భం. కానీ వేరే మార్గం లేదు' అని ఆ వృద్ధుడు వాపోయాడు. కుంకుమ పువ్వు ఎక్కువగా పండే ఈ కొండ ప్రాంతం బుధవారం అర్ధరాత్రి బాంబు మోతలతో దద్దరిల్లింది. నిద్రలో ఉన్న గ్రామస్తులు పెద్ద పెద్ద శబ్ధాలు రావడంతో భయభయంగా మేల్కొన్నారు. రాత్రికి రాత్రే ఊరు దాటి పారిపోయారు' అని ఉరి వాసి మహ్మద్ చెప్పారు. ఉరి గ్రామ నివాసి ఫరూఖ్ అహ్మద్ యుద్ధం గురించి ఇలా అన్నారు. 'యుద్ధాన్ని ఎప్పుడూ ఆహ్వానించకూడదు. ఎందుకంటే బాంబులు మీ గుర్తింపుని అడగవు. అవి అందరినీ నాశనం చేస్తాయి. యుద్ధానికి పిలుపునిచ్చే వారికి అర్ధరాత్రి నిద్రపోతున్న మీ పిల్లలపై బాంబులు పడినప్పుడు ఎలా ఉంటుందో తెలియదు' అంటూ కన్నీళ్ల పర్యంతమయ్యాడు.

# రాఫెల్‌ను రఫ్ఫాడిస్తుంది



అప్పటివరకు ఆ చిన్నారికి పెద్దయ్యాక ఏం కావాలో క్లారిటీ లేదు. ఎనిమిదేండ్ల వయసులో న్యూఢిల్లీలోని వైమానిక దళ మ్యూజియాన్ని సందర్శించింది. అక్కడున్న ఫైటర్ జెట్‌లను చూసి.. అచ్చెరువొందింది. ఆ ఆశ్చర్యంలోంచి తేరుకోకముందే.. పెద్దయ్యాక అలాంటి యుద్ధ విమానాలు నడపాలని ఫిక్సయింది. తన కలను నిజం చేసుకోవడానికి అహరహం శ్రమించింది. ఎయిర్‌ఫోర్స్‌లో అడుగుపెట్టింది. రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన మొట్టమొదటి భారతీయ ఫైటర్ పైలట్‌గా చరిత్రకెక్కింది. అంతులేని ఆత్మవిశ్వాసంతో.. యుద్ధమేఘాల మధ్యగా రాఫెల్‌ను దౌడు తీయిస్తున్న స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ ప్రయాణం ఇది.. శివాంగి సింగ్.. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జన్మించింది. ఎంతో తెలివైన విద్యార్థిని. చదువుతోపాటు ఆటల్లోనూ రాణించేది. అయితే, ఆమె అసలైన ప్రయాణం.. న్యూఢిల్లీలోని ఎయిర్ ఫోర్స్ మ్యూజియం సందర్శించినప్పుడు ప్రారంభమైంది. 'అక్కడే నా కల మొదలైంది. వైమానిక దళ మ్యూజియంలో నిలబడి యుద్ధ విమానాలను చూసిన క్షణమే.. నాకంటూ ఓ జీవిత లక్ష్యం ఏర్పడింది' అంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటుంది శివాంగి. తన లక్ష్యాన్ని చేరే క్రమంలో బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టా అందుకున్నది. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో చేరింది.

రాఫెల్‌ను రఫ్ఫాడిస్తూ..: భారత వాయుసేనలో 2017లో ఫైటర్ పైలట్‌గా చేరిన శివాంగి.. కొద్దిరోజుల్లోనే దేశం గర్వించే స్థాయికి ఎదిగింది. 2020లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నిర్వహించిన వివిధ పరీక్షల్లో నెగ్గి.. ఫ్రెంచ్ శిక్షకులతో సిమ్యులేటర్ ట్రైనింగ్‌కు ఎంపికైంది. అందులో కఠినమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని.. రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నది. రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన మొట్టమొదటి భారతీయ మహిళగా చరిత్రకెక్కింది. 'కొంచెం భయం, కొంచెం ఆందోళనతోపాటు గుండెల నిండా ఆత్మవిశ్వాసంతో ఫైటర్ జెట్‌ను పరుగులు పెట్టించా!' అంటూ తన మొదటి కాక్‌పిట్ అనుభవాన్ని గుర్తు చేసుకుంటుంది శివాంగి. తన తల్లే తనకు స్ఫూర్తి అని చెబుతుందామె. 'అందరు తల్లుల్లా మా అమ్మ నన్ను చదువుకే పరిమితం చేయాలని అనుకోలేదు. నేను స్వతంత్రంగా ఉండాలని కోరుకుంది. నా అన్ని ప్రయత్నాలలో ఆమె సంపూర్ణ మద్దతు ఇచ్చింది' అని చెబుతుంది శివాంగి. అంతరిక్షమే లక్ష్యంగా..: రాఫెల్‌తో శత్రువులను వేటాడిన శివాంగి సింగ్.. ఇప్పుడు ఆకాశాన్ని దాటి అంతరిక్షాన్ని లక్ష్యంగా పెట్టుకున్నది. మనదేశం భవిష్యత్తులో చేపట్టబోయే మానవ సహిత అంతరిక్ష మిషన్‌లో భాగంగా వ్యోమగామి కావాలని ఆశిస్తున్నది. 'ఒకప్పుడు ఫైటర్ జెట్ నడపడం కేవలం పురుషుల పనిగానే భావించేవారు. కానీ, మహిళలకు కూడా ఇది సాధ్యమే అని నిరూపితమైంది. ఇప్పుడు మరింత ముందుకు వెళ్లాలనుకుంటున్నాను. వ్యోమగామిగా సేవలు అందించాలని అనుకుంటున్నాను' అంటూ తన భవిష్యత్ కార్యాచరణ గురించి చెబుతున్నది ఈ 29 ఏళ్ల వాయుసేన అధికారిణి. శివాంగి తోటి ఫైటర్ పైలట్‌నే వివాహం చేసుకున్నది. దాంతో భారతదేశ వైమానిక రక్షణలో ముందంజలో ఉన్నదీ యువజంట. శివాంగి ప్రస్తు తం అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో తన సేవలను అందిస్తున్నది.

# రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు



నల్గొండ, మే 9: రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవారికి కట్టించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా ,నకిరేకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారం దరికీ ఇండ్లు ఇస్తామని,మొదటి విడతలో ప్రతి నియోజకవ ర్గానికి 3500 చొప్పునఇండ్లు ఇవ్వడం జరిగిందని,ఇంకా3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులై న పేదవారందరికీ 20 లక్షల ఇండ్లను 5 లక్షల రూపాయల వ్యయం తో కట్టించి ఇస్తామన్నారు. భూ సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందని అన్నారు. జూన్ 2 నుండి ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు వచ్చి న్యాయమైన భూ సమస్యలను పరిష్కరించనున్నారని తెలిపారు. భూ బారతిలో పెండిం గ్లో ఉన్న తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల సాదా బైనమాల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి హక్కు లు కల్పించనున్నామన్నారు. భూ భారతి చట్టాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దామని, ధరణి కేవలం కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడిందని, భూ భారతిలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ భారతి లో నకిరేకల్ మండలాన్ని పైలెట్ మండలం గా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి కోరికలన్ని తుంగలో తొక్కి , వారి స్వార్థం కోసం తాపత్రయపడడం తప్ప ఎలాంటి ఉపయోగపడే పని చేయలేదని, 45 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని,తాము అధికారంలోకి వచ్చాక 650 కోట్లు ఖర్చు చేసి తాత్కాలి కంగా తాగునీటి ఏర్పాట్లు చేసి తాగు నీటిని అందిస్తున్నామన్నారు. లక్ష పదివేల కోట్లు ఖర్చు చేసి కాలేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందని అన్నారు. గడచిన 15 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో వైద్యంపై 11800 కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం సంవత్సరానికి 5650 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. విద్యలో భాగంగా హాస్టల్స్, పాఠశాలలు కట్టించడమే కాకుండా, 58 నియోజకవర్గాలలో 11600 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఒక్కొక్కటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 80% డైట్ చార్జిలను పెంచామని, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్ పీజీ కనెక్షన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పరిమితిని పదిక్షలకు పెంచడం,మహిళలకు ఉచిత బస్సు, ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున సన్న బియ్యం వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్ మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేశారు .అదేవిధంగా మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సమాజం భద్రత ప్రజల సహకారంతో మాత్రమే సాధ్యం

### ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్







మహబూబాబాద్, ప్రతినిధి (మే 9) :భారతదేశ వ్యాప్తంగాగా నెలకొన్న యుద్ధ వాతావరణ మరియు సరిహద్దు జిల్లాలో మావోయిస్టుల అలజడులా నేపథ్యంలో నిఘా మరింతగా బలపరిచేందుకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో భద్రతా చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని పోలీస్ అధికారులు ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. సాయంత్రం మరియు రాత్రి వేళల్లో సడెన్ చెకింగ్స్ నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రత్యేక బలగాలతో , బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది. గ్రామ స్థాయిలో పోలీస్ కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ శాఖ కొన్ని సూచనలు చేయడం జరిగింది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, సంచయాలు లేదా కార్యకలాపాలు, కనిపించిన పక్షంలో వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వలని సూచనలను చేయడం జరిగింది.మీ సహకారం వల్లే మేము సమాజాన్ని భద్రతా దృశ్య అప్రమత్తతతో రక్షణ కల్పించుటకు మీరిచ్చే సమాచారం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

# ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు

### లాడ్జ్ లు, హోటల్స్ ల మరియు అనుమానిత ప్రదేశాలలో విస్తృత తనిఖీ

### నగరంలో పెంచిన ముమ్మర రాత్రి గస్తీ, అనుమానిత వ్యక్తుల మరియు అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు.



విజయవాడ: ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు భద్రత మరియు మేము ఉన్నామన్న భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసి ఎక్కడా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ప్రతి రోజూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జ్ లు, హోటల్లు, మరియు నిర్జన ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తూ అణువణువూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలలోని ముఖ్య ప్రదేశాలలో పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఆయా పోలీసు స్టేషన్ల ఎస్. హెచ్. ఓ. లు వారి వారి సిబ్బందితో కలిసి రాత్రి గస్తీ నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో లాడ్జ్ లు, హోటల్లు, మరియు నిర్జన ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తూ అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాత్రి సమయంలో తిరుగుతున్న ప్రతి ఒక్కరినీ ఆపి క్షుణ్ణంగా విచారించి అనుమానిత వ్యక్తులను ఐరీస్ వాహనం ద్వారా తనిఖీ చేసి అనంతరం కౌన్సిలింగ్ చేయడం మరియు అనుమానిత వాహనాలను తనిఖీ చేసారు.

# గ్రామాల్లో ఎన్నికల హడావిడి





హైదరాబాద్, మే 9,: తెలంగాణలో ఏడాదిగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయా? అంటే అవుననే సమాధానమే ప్రభుత్వ వర్గాల నుండి వినిపిస్తోంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు ఆలస్యం కావడంతో త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తిచేసి గ్రామాల్లో పాలకవర్గాలను ఏర్పాటుచేయాలని సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడుతోంది. ఏడాదికాలంగా గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది... అధికారంలోకి వచ్చింది మొదలు రేపు మాపు అంటూనే ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తోంది కాంగ్రెస్ సర్కార్. అయితే మరో రెండునెలల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలు, మండల పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సిద్ధమైందంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే తెలంగాణలో కులగణన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ డేటా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ ఈ రిజర్వేషన్ల అంశం పెండింగ్ లో ఉ ండటంవల్లే ఎన్నికలు ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రాగానే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉన్నట్లు సమాచారం. జూలైలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు దిశగా ప్రభుత్వం పావులు కదుపుతున్నట్లు రాజకీయ వర్గాల సమాచారం.ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయితీ ఎన్నికలకు సిద్దమయ్యింది. బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకుంది. ప్రభుత్వం నుండి ఆదేశాలు వెలువడగానే షెడ్యూల్ విడుదలచేసి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. జూన్ చివర్లో లేదంటే జూలై ఆరంభంలో పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు కొద్దిరోజుల వ్యవధిలోనే నిర్వహించాలని రేవంత్ సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయితీ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించి కేవలం 15-20 రోజుల్లో ఈ ప్రాసెస్ ను పూర్తిచేయాలని... మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను కూడా ఇలాగే తక్కువ సమయంలో పూర్తిచేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఇలా ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను ఈసి పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అంతా ఒకే అయితే జూలైలో గ్రామాల్లో ఎన్నికల హడావిడి మొదలుకానుంది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు..: ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే.. తెలంగాణలో మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితిని దాటుతుంది. అయితే ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది, తద్వారా న్యాయ సమీక్ష నుండి రక్షణ పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ బిల్లు ప్రస్తుతం గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందితే, తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పెరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలోని 540 మండలాల పరిధిలో ఉన్న 12,966 గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే, 1,14,620 వార్డులకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. గత ఎన్నికల్లో 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

## పిర్యాదు చేస్తే అధికారులు బెదిరిస్తుండ్రు

**ఉన్నతాకారులకు పిర్యాదు చేస్తే స్పందించక పోవడంతో జిల్లా అటవీశాఖ కార్యాలయం ముందు బెటాయించిన పిర్యాదు దారుడు**

**ధర్మపురి రేంజ్ అధికారితో పాటు తుంగూర్ బీట్ సార్ధార్. సఖీదార్ లు వేడిస్తున్నారని పిర్యాదుదారుడి ఆరోపణ**

**తన పిర్యాదు పట్ల క్షేత్ర స్థాయి విచారణ చేపట్టి. చర్యలు తీసుకోవాలని పిర్యాదుదారుడు సలికే మురళి విజ్ఞప్తి**



జగిత్యాల : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి దగ్గరలో ఉన్న అటవీశాఖ భూములను కొంతమంది కబ్జా చేశారని జిల్లా అటవీ అధికారికి ఇదే గ్రామానికి చెందిన సలికే మురళి పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే కానీ.. తన పిర్యాదు పట్ల స్పందించాల్సిన అధికారులు నీవు అటవీశాఖ భూముల గురించి ఎలా పిర్యాదు చేస్తావని బెదిరింపులకు పాల్పడుతున్నారని పిర్యాదుదారుడు సలికే మురళి ఆవేదన వ్యక్తం చేశాడు. భూ కబ్జాదారుల నుండి అటవీశాఖ ధర్మపురి రేంజ్ అధికారితో పాటు తుంగూర్ గ్రామ బీట్ సార్ధార్. సఖీదార్ లు ఎకరం భూమికి ఓ రేట్ పిక్స్ చేసుకొని వసూల్ చేస్తున్నారని మురళి ఆరోపించాడు. తన పిర్యాదు పట్ల జగిత్యాల జిల్లాలోని అటవీశాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో జిల్లా ఫారెస్ట్ అధికారి కార్యాలయం యందు వినూత్న నిరసన చేపట్టాల్సి వచ్చిందని పిర్యాదు దారుడు సలికే మురళి తెలిపారు.

## కాకర్లపల్లి దళితులకు రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య**





మంథని ప్రతినిధి, మే 09: కాకర్లపల్లి దళితులకు రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని మండలం రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది, కాకర్లపల్లి దళితులతో మాట్లాడి భూములకు సంబం ధించిన వివరాలను తెలుసుకోన్నారు. ఈ సందర్భంగా వై యాకయ్య మాట్లాడుతూ గతంలో దళితులకు ఈ భూములు రెవెన్యూ రికార్డులలో ఉందని 30 సంవత్సరాల క్రితం దళితులు ఈ భూములలో జొన్నలు సజ్జలు రాగులు పండించారని ఈ భూముల కోసం రెవెన్యూ అధికా రుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఐటి మంత్రి శ్రీధర్ బాబు ఇట్టి విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని కాకర్లపల్లి దళితులకు భూములను పంపిణీ చేయడంలో చర్యలు తీసుకోవాలని ఇట్టి భూము ల విషయంలో మంత్రిని సిపిఎం పార్టీ ప్రత్యక్షంగా కలవనుందని అన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే ఇట్టి భూములను దళితులకు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు అనుముల మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొగ్రెంకల సురేష్ ,మంథని లింగయ్యలతో పాటు కాకర్లపల్లి దళితులు బూడిద రవీందర్ బొసెల్లి శంకర్,సది రాజేందర్ సమ్మయ్య రాజశేఖర్ శ్రీకాంత్ మౌనిక స్వరూప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కుటుంబాలకు ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..

### కరీంనగర్ జిల్లా శాఖ కృతజ్ఞతలు





కరీంనగర్, విధి నిర్వహానలో మరణించిన, అనారోగ్యాల గురైన జర్నలిస్టుల కుటుంబాలకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన చనిపోయిన జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ ద్వారా జర్నలిస్టుల కుటుంబాలకు 1లక్ష ఆర్థిక సహాయం 5సంవత్సరాలు నెలకు 3వేలు పెన్షన్ 10వ తరగతి లోపు చదివే పిల్లలకు ఉంటే ఒక్కొక్క వెయ్యి చొప్పున శాశ్వత అంగవైకల్యం పొందిన జర్నలిస్టులకు 1లక్ష చొప్పున అందిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి మాట్లాడుతూ జర్నలిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని త్వరలో అక్రిడిటేషన్ కార్డుల తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకి జిల్లా కలెక్టర్ లకు అదేశాలు జారీ చేస్తామన్నారు కరీంనగర్ జిల్లాలో మృతి చెందిన నలుగురికి జర్నలిస్టుల కుటుంబాలకు, అనారోగ్యాల గురైన నలుగురు జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల మరణించిన పత్తి విష్ణువర్ధన్ రెడ్డి, అన్నేపాక సురేందర్, బాణాల శ్యాంసుందర్, ముజాహిద్ ఖాన్ కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. శాశ్వత అంగవైకల్యం పొందిన జి ఉదయకుమార్, పత్తి కొండారెడ్డి,ఉమ్మడి రాజేష్, జడల చిరంజీవి లకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా శాఖ అండగా నిలిచింది. తెలంగాణ మీడియా అకాడమీ




నుండి అందించే ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబాల చేత టీయూడబ్ల్యూజే దరఖాస్తులు సమర్పించింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణలతో పాటు ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ. మాజీద్, ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా నుండి అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు ,కానని రవీందర్ పాల్గొని జర్నలిస్టులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్వాడీలలో, ప్రభుత్వ పారశాలలో అడ్మిషన్లు పెంచాలి

**బడిబాట, అంగన్వాడి బాట నిర్వహించాలి**

**10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ మే 09: రానున్న విద్యా సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల పెంపు, పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తదితర అంశాలపై ఐసిడిఎస్, విద్యాశాఖ సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి బాట నిర్వహించి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని ఆదేశించారు. అంగన్వాడి సేవలను, నూతన సిలబస్ ద్వారా ఇస్తున్న ప్రత్యేక బోధనను గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ నమోదును పెంచాలని అన్నారు. అంగన్వాడీలో ప్రీ స్కూల్ పూర్తి చేసిన పిల్లలందరి జాబితా మండల విద్యాధికారులకు సమర్పించాలని సూచించారు. ఈ జాబితాలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరేలా ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రైవేటు భవనాల్లోని అంగన్వాడీ కేంద్రాలన్నీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలని ఆదేశించారు. ఇప్పటికే మార్చాల్సిన అంగన్వాడి కేంద్రాలను గుర్తించామని, ప్రభుత్వ భవనాల్లో ఈ కేంద్రాలకు కావలసిన వసతులు సమకూరుస్తామని అన్నారు. 2015 నుండి 2023 వరకు పదో తరగతి ఫెయిల్ అయి చదువు ఆపేసిన విద్యార్థులందరినీ గుర్తించి వచ్చే సంవత్సరం వారు 10వ తరగతిలో ఉత్తీర్ణులైయ్యేలా అవగాహన కల్పించాలని మండల విద్యాధికాలను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ వచ్చే జూన్ నెలలో సప్లిమెంటరీ రాసి ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించాలని ఆదేశించారు. అక్కడ మౌలిక వసతుల కల్పనకు గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సమ్మర్ క్యాంపులను పరిశీలించాలని, బడిబాటపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, సిడిపిఓలు సబితా, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, మండల విద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సిబ్బంది కేసుల దర్యాప్తులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

### ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్: సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా రెండు రోజుల శిక్షణ సైబర్ క్రైమ్స్ డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్, సి డి ఆర్ మరియు ఐపిడిఆర్ లపై పూర్తి శిక్షణ. సైబర్ నేరాలు, నేరస్తులను కనుగొనడంలో అధునాతన పరిజ్ఞానం వినియోగంపై సిబ్బందికి శిక్షణ. శిక్షణ లో పాల్గొన్న నూతన ఎస్ఐలు, పోలీసు సిబ్బంది.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ. సిబ్బంది పోలీసు వ్యవస్థలో అందించబడిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నేరస్థులను పట్టుకోవాడానికి నిష్ణాతులు కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. హైదరాబాద్ నుండి విచ్చేసిన సెంట్రల్ డిటెక్టివ్ ద్వారా ఆదిలాబాద్ లోని నూతన ఎస్ఐలు మరియు నూతన పోలీసు సిబ్బందికి నేరస్తులను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కనుగొనడంలో రెండు రోజులపాటు శిక్షణను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ వినియోగించుకొని నేరస్తుల ఖచ్చితమైన లొకేషన్ ప్రదేశాలను గుర్తించడం, నేరాలను కనుగోనబడడం, నేరాల దర్యాప్తు, టవర్ డంప్, కాల్ డేటా ఎనాలసిస్, లోకేషన్ లాంటివి పరిజ్ఞానాల్లో సైబర్ నేరాలు వినియోగిస్తున్న ప్రస్తుత పద్ధతులు వాటిని చేదించే విధానాలను సిబ్బందికి సంక్షిప్తంగా క్లుప్తంగా వివరించి శిక్షణను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరస్థుల వినియోగించే ఆపరేటింగ్ సిస్టం, ఐపీ అడ్రస్, లొకేషన్, లాంటివి కనుగొనే పద్ధతి లను వివరించారు. అదేవిధంగా నెట్వర్క్ ప్రొవైడర్లతో మాట్లాడి కావాల్సినటు వంటి సమాచారాన్ని తీసుకునే విధానం, ఉపయోగించవలసిన యాప్ ల పనితీరు పై వివరించారు. అదేవిధంగా న్యాయస్థానం నందు నేరస్తులకు శిక్షలు పడటానికి కావలసినటువంటి పంచనామా రాయు విధానం, ముఖ్యంగా మహిళల మిస్సింగ్ కేసులలో, సోషల్ మీడియా నందు జరిగే సైబర్ క్రైమ్ ఫ్రాడ్ కేసులలో విచారణ చేయు పద్ధతులపై పూర్తి పరిజ్ఞానాన్ని సంపాదించి నిష్ణాతులు కావాలని సూచించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన సిబ్బంది రెండు రోజులపాటు జిల్లా పోలీసు సిబ్బందికి పూర్తి పరిజ్ఞానాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ కె ఫణిదర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, అఖిలేష్ రావు సైబర్ ఎక్స్పర్ట్, శ్రీధర్ డిజిటల్ ఫోరెన్సిక్ ఎక్స్పర్ట్, మహేందర్ రెడ్డి సిడిఆర్ మరియు ఐ పి డి ఆర్ ఎక్స్పర్ట్ హైదరాబాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు పోలీసులు కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీసులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు వేయింగ్ మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు గంజా యి. నిషేధిత మాదకద్రవ్యలు పూర్తిగా నిషేధించేందుకు జిల్లా పోలీస్ అధికారులు. సిబ్బంది కృషి చేయాలని సూచించారు. యువత గంజా యికి అలవాటు పడితమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ



కార్యక్రమంలోఆసిఫాబాద్ఇన్స్పెక్టర్‌బుద్దే రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.